జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ | సోమవారం 28 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :255 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలి

- కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం
- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం
- గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
- అనుకూలమైన అభ్యర్థులను గుర్తించాలని సమావేశంలో కీలక నిర్ణయం
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు



**అమరావతి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు - మిగతా3లో

## అల్లకల్లోలంగా సముద్రం అప్పుడే స్విమ్మింగ్ చేయడం నాకిష్టం

- ఎస్ఐఆర్ దుమారం మధ్య రాహుల్ ఎక్స్ పోస్టు
- సీఈసీ తన పదవికి రాజీనామా చేయాలన్న ప్రియాంక గాంధీ
- సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శించిన కపిల్ సిబల్



### ఆర్టీఐ పరిధి నుంచి 'లా అండ్ ఆర్డర్' శాఖకు

## మినహాయింపు..


- విజయ్ సర్కార్ సంచలన నిర్ణయం
- తమిళనాడులో కీలకమైన పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) విభాగానికి ఆర్టీఐ నుంచి మినహాయింపు
- ఇంటెలిజెన్స్, భద్రతా సంస్థగా వర్గీకరిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్
- సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఈ వివాదాస్పద నిర్ణయం తీసుకుంది
- మత ఘర్షణలు, కస్టడీ మరణాల సమాచారంపై ఇకపై గోప్యత



### 'మేక్ ఇన్ ఇండియా'తో

## వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధించాలి

- చిప్స్ నుంచి ఆయుధాల వరకు.. ఇక్కడే తయారు చేయగలిగితే బయట కొనడం ఎందుకు?: రాజ్‌నాథ్ సింగ్
- భవిష్యత్ యుద్ధాలు టెక్నాలజీ ఆధారితంగానే ఉంటాయన్న రాజ్‌నాథ్
- 5వ తరం యుద్ధాలకు భారత్ సిద్ధమవుతోందన్న రక్షణ మంత్రి
- రక్షణ రంగంలో కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామని వెల్లడి




# గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట

- ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన
- ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పర్యటన
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు



**అమరావతి**

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో - మిగతా3లో




## భారత రైల్వేలో కొత్త శకం

- దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా
- దేశంలో తొలిసారిగా పరుగులు తీసిన ఎల్ఎన్‌జీ రైలు
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం

### హామీలు అమలు చేయాలంటే

# కొడతారా?

- చంద్రబాబూ.. ఇది ప్రజాస్వామ్యమేనా?
- ఉద్యోగుల పట్ల సర్కారు తీరుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్
- ఉద్యోగులకు ఐఆర్ లేదు.. పీఆర్సీ లేదు. 5 డీఏలు పెండింగ్.. మొత్తంగా రూ.40 వేల కోట్ల బకాయిలు
- మీరు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్లే ఉద్యోగులురోడ్డెక్కుతున్నారు
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు నిరసన తెలపడం తప్పా?
- మహిళలని చూడకుండా గాయపరుస్తారా? ఈడ్చి పడేస్తారా?
- ఆందోళన చేస్తే ఈ రకంగా లాఠీలతో కొడతారా?
- శాంతియుత ఆందోళనలపై దాడులు చేసే అధికారం మీకు ఎవరిచ్చారు?



**అమరావతి**


ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగిన ఉద్యోగులపై చంద్రబాబు సర్కార్ పాశవికంగా దాడి చేయడం అమానుష చర్య అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. 'ఐఆర్ లేదు.. పీఆర్సీ లేదు. మేం పీఆర్సీ చైర్మన్‌ను నియమిస్తే మీరు వెళ్లగొట్టారు. ఉద్యోగులకు హక్కుగా ఇవ్వాల్సిన 5 డీఏలు పెండింగ్. ఉద్యోగులు రోడ్డెక్కితే.. అప్పుడు అందులో రెండు డీఏలు ఇస్తానని ప్రకటించి, అరియర్స్ చెల్లింపునకు కూడా వాయిదాలు పెట్టారు. సరెండర్ లీవ్స్ పెండింగ్. ఉద్యోగులకు పెట్టిన బకాయిలు దాదాపు రూ.40 వేల కోట్లు. ఇవి - మిగతా3లో



## ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం

- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను గుర్తుచేసిన ప్రధాని మోదీ
- 138వ మన్ కీ బాత్ కార్యక్రమం
- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని వెల్లడి
- జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు

## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు



- రాష్ట్రవ్యాప్తంగా హోటళ్లపై ఆహార భద్రతాధికారుల దాడులు
- నిబంధనల ఉల్లంఘన కారణంగా 25 హోటళ్ల మూసివేత
- మొత్తం 66 సంస్థల్లో తనిఖీలు, 30 చోట్ల కేసులు నమోదు
- మరో 45 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు
- లోపాలు సరిదిద్దుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు

**అమరావతి**

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రతా విభాగం అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడటంతో 25 సంస్థలను తక్షణమే మూసివేయించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఏకకాలంలో 66 హోటళ్లు, ఇతర ఆహార విక్రయశాలల్లో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల వివరాలతో కూడిన నివేదికను వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌కు అధికారులు సమర్పించారు. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్, ఆహార భద్రతా - మిగతా3లో

## బోయింగ్ విమానాల్లో సాఫ్ట్ వేర్ లోపాలు..

- బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల్లో కొత్త సాఫ్ట్‌వేర్ లోపం గుర్తింపు
- భారత్‌లో ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 96 విమానాలపై ప్రభావం
- ల్యాండింగ్ సమయంలో ఆటోమేటెడ్ గైడెన్స్ సిస్టమ్ ఆగిపోయే అవకాశం
- భద్రతకు ముప్పులేదని, శాశ్వత పరిష్కారంపై పనిచేస్తున్నామని తెలిపిన బోయింగ్



# గొల్లప్రోలు శివాలయంలో ఘనంగా ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉదారత





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా 14 రోజుల పాటు జరిగే భారీ అన్నదాన కార్యక్రమాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పవన్ కళ్యాణ్ తమ సొంత నిధులతో నియోజకవర్గంలోని 13 ప్రముఖ దేవాలయాలలో ఈ భోజన వసతి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగానే గొల్లప్రోలు పట్టణంలోని స్థానిక శివాలయం నందు అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం మధ్యాహ్నం ఘనంగా ప్రారంభించారు. గొల్లప్రోలు శివాలయంలో రాబోయే 14 రోజుల పాటు ప్రతిరోజూ ప్రజలకు, భక్తులకు ఈ భోజన సదుపాయం అందుబాటులో ఉంటుంది.పిఠాపురం పాదగయ పుణ్యక్షేత్రం వద్ద అధికారి కంగా ప్రారంభమైన ఈ బృహత్తర కార్యక్రమం.. శ్రీపాదవల్లభ మహాసంస్థానం, కోట సత్తెమ్మ తల్లి గుడి, జై గణేష్ దేవస్థానం (కన్యకా పరమేశ్వరి సత్రం), చిత్రాడ కనకమహాలక్ష్మి గుడితో పాటు నియోజకవర్గంలోని 13 ముఖ్య ఆలయాల్లో 14 రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగనుంది.ఈ సందర్భంగా గొల్లప్రోలు జనసేన నాయకులు మాట్లాడుతూ.. తమ సొంత నిధులతో ప్రజల ఆకలి తీర్చడానికి ముందుకొచ్చిన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గొల్లప్రోలు పట్టణంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అందరూ భాగస్వాములై.. సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భోజన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జనసైనికులంతా శ్రమించి మన అధినేత తలపెట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ జనసేన ముఖ్య నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో వైభవంగా కనకదుర్గమ్మ దసరా నవరాత్రి ఉత్సవాల 'పందిరిరాట'







**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందడి ముందస్తుగానే ప్రారంభమైంది. పట్టణంలోని కరణంగారి తోటలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ తల్లి దసరా నవరాత్రి ఉత్సవాల ముందస్తు వేడుకలను ఆలయ కమిటీ ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఉత్సవాల్లో అత్యంత కీలకమైన, సాంప్రదాయబద్ధమైన 'పందిరిరాట' మహోత్సవాన్ని భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఉత్సవాల ప్రారంభ సూచికగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు.అమ్మవారి, వినాయక స్వామి వారి దర్శనం కార్యక్రమానికి విచ్చేసిన గుండ్ర సుబ్బారావు ముందుగా మెయిన్ రోడ్డులో బస్టాండ్ దగర కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని అనంతరం కరణంగారి తోటకు వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ వినాయక స్వామి ఆలయాన్ని కూడా సందర్శించారు. అక్కడ గణనాథుడికి ప్రత్యేక అర్చనలు చేసి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. పూజా కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తయిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా కరణంగారి తోటలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా అమ్మవారి నవరాత్రి ముందస్తు వేడుకలు 'పందిరిరాట'తో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయని, రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని, పెద్ద సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ పందిరిరాట కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, చురుకైన కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# 24 గంటలు నిరంతరాయంగా వైద్య సేవలు!..

## 100నుండి150 వరకు ఓపీ చూస్తున్నాం!..

## ఏజెన్సీ మెడికల్ క్యాంపులు!..

## రేఖపల్లి పి. హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..





**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** గోదావరి పరివాహాక ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని, ప్రస్తుతం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినా రేఖపల్లి పి. హెచ్.సి, ఓ.ఫీ,రోగులసంఖ్య గణనీయంగా పెరిగిందని ఏలాంటి అపోహలకు తావులేదని, నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని రేఖపల్లి, పి. హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, సూచించారు.ఆదివారం జనసేన పార్టీ అధ్యక్ష సహాయ కార్యదర్శిలు, ములకాల సాయికృష్ణ, పెదపెట్ల పవన్ కళ్యాణ్, రేఖపల్లి పి. హెచ్.సి,ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ రేఖపల్లి పి. హెచ్.సి,లో అన్నీరకాల మందులు ఉన్నాయని, మా పరిధికి మించి వైద్యసేవలు చేస్తున్నామని,ఇంకాఏమీ చేయాలని ఆమె ప్రశ్నించారు? ఏజెన్సీ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించినా ప్రతీ రోజు 100నుండి 150 మంది రోగులకు చికిత్సలు, చేస్తున్నామన్నారు. క్రిటికల్ కేసులను ప్రధమ చికిత్స అనంతరం కూనవరం మండలంలోని కోతుల గుట్ట సి. హెచ్.సి,కి "రిపేర్" చేస్తున్నామని, వివరించారు. రేఖపల్లి, పి. హెచ్.సి,లో నిరంతరాయంగా 24 గంటలు చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది గ్రామాల్లో డోర్ "టూ"డోర్ తిరుగుతూ అవసరమైన కేసులను రేఖపల్లి, పి. హెచ్.సి,కి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు.

**రేఖపల్లి,పి. హెచ్.సి,లో వైద్యసేవలు ఆశించిన స్థాయిలో!...**

ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, సహాయ కార్యదర్శి పెదపెట్ల పవన్ కళ్యాణ్, మాట్లాడుతూ రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు బేస్ అద్భుతంగా ఉన్నాయని, నిరంతరాయంగా వైద్యులు, సిబ్బంది సేవలు అందిస్తున్నారని, జ్వరంతో బాధపడుతున్న వారి సంఖ్య భారీగాఉందని, సూచించారు. గర్భిణీస్త్రీలను, వృద్ధులను, కోతులగుట్ట, సి. హెచ్.సి,కి శురక్షితంగా తరలించారని సేవలు ఆశించిన దానికన్నా బాగున్నాయని పేర్కొన్నారు. రోగులకు గర్భిణీ స్త్రీలకు, భోజనఏర్పాట్లుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్క గర్భిణీ స్త్రీలకు భోజన ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. గతంకంటే ఇప్పుడు రోగులసంఖ్య గణనీయంగా పెరిగిందని అంటే రోగులను వైద్యులు బాగా రిసీవ్ చేసుకుంటున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగిందని రిసీవింగ్ బాగుండాలని, ప్రజలు మీ పై పెట్టుకున్ననమ్మ కాన్ని వమ్ము చేయాలని సూచించారు.మీ సేనలు ఇలాగే ఉండాలి



రేఖపల్లి, పి. హెచ్.సి,కి మెడికల్ ఆఫీసర్,గామీకు మంచి గుర్తింపురావాలని ఆకాంక్షించారు.

## కూటమి పార్టీల అద్వర్యంలో అత్మీయ సమావేశం





**నంద్యాల:సెప్టెంబర్:27 ప్రజాజ్యోతి** నంద్యాల ఆర్ అండ్ బీ అతిధి గృహంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో జిల్లా పరిశీలకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితమ్మ జనసేన కోఆర్డినేటర్ యనమల భాస్కర్ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి , ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు నంద్యాల జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల జనసేన పార్టీ కోఆర్డినేటర్ సభ్యురాలు, ఆళ్ళగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ మైలేరి సురేఖ రాచమడుగు సుందర్ తదితరులు పాల్గొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం, పరస్పర సహకారం, ఆత్మీయతను మరింత బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను మరింత పటిష్టం చేసే అంశాలపై సమావేశంలో చర్చించారు.

## చెబ్రోలులో పంట నష్టాలను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి

రైతులకు పంటల సంరక్షణపై సూచనలు

-- ఉద్యాన పథకాలతో రాయితీలు వినియోగించుకోవాలని పిలుపు



**గొల్లప్రోలు, (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం చెబ్రోలు గ్రామంలో వర్షాలు, నీటిముంపుతో దెబ్బతిన్న ఉద్యాన పంటలను జిల్లా ఉద్యాన అధికారి టి.వి. సిరిల్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిరప, కాలీఫ్లవర్, కాకరకాయ తదితర పంటలను పరిశీలించి, పంటల సంరక్షణ, నీటి తొలగింపు, పునరుద్ధరణ చర్యలపై రైతులకు సూచనలు చేశారు.పంట నష్టాల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల విత్తనాలు, హైబ్రిడ్ కూరగాయలు, పందిరి పంటలు, పండ్ల తోటలు, పూల సాగుకు నిబంధనల ప్రకారం రాయితీలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు పవర్ వీడర్లు, రోటావేటర్లు తదితర యంత్ర పరికరాలు, ఉద్యాన పథకాల వివరాల కోసం ఉద్యాన శాఖ అధికారులు, సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి వై. సోమ రాజశేఖర్, చెబ్రోలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆలమూరు లో 12వ రోజుకి చేరిన వీఆర్ఏల సమ్మె.




**ఆలమూరు సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**మండల కేంద్రమైన ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట గల ధర్నా చౌక్ లో గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏలు)చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి12వ రోజుకి చేరింది. ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు తాతపూడి ఇస్సాక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, మరణించిన వీఆర్ఏ కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇషాక్, సెక్రటరీ కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు గూనపల్లి నాగేశ్వరరావు, ట్రెజరర్ కుందేటి శ్రీను, సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరిగ మంగా లక్ష్మీ, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మి, షేక్ బషీర్ బిబి, మండల వీఆర్ఏలు దీక్షలో పాల్గొని నినాదాలు చేశారు.

## అక్టోబర్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన బీసీ ఇందిరారెడ్డి





**నంద్యాల:సెప్టెంబర్:27 ప్రజా జ్యోతి** అక్టోబర్ 2, 3, 4 తేదీల లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి. రాష్ట్ర మంత్రివ ర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వాలీ బాల్ కోర్టును సందర్శించి, పోటీల నిర్వహణకు చేపడు తున్న ఏర్పాట్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వాలీ బాల్ కోర్టులో క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# హామీలు అమలు చేయాలంటే కొడతారా?

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని అడిగిన గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం అత్యంత తీవ్రమైన విషయం' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి డిమాండ్లపై ప్రభుత్వం చర్చలు జరపనప్పుడు, ప్రజాస్వామ్యయుతంగా వారి గొంతును వినిపించడం నేరం ఎలా అవుతుందని ప్రశ్నించారు. 'ఆందోళన చేస్తే ఈ రకంగా లాఠీలతో కొడతారా? మహిళలని చూడకుండా గాయపరుస్తారా? ఈడ్చి పడేస్తారా? శాంతియుత ఆందోళనలపై దాడులు చేసే అధికారం మీకు ఎవరిచ్చారు? ధర్నా కోసం వస్తున్న వారిని అడ్డుకుని పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించి నరకయాతన పెడతారా? ధర్నా జరగనీయకుండా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను అడ్డగోలుగా సస్పెండ్ చేయడం దారుణం కాదా? చంద్రబాబూ.. ఇది ప్రజాస్వామ్యమేనా? రోజురోజుకూ మీ నిరంకుశత్వం పెరిగిపోతోంది? ఉద్యోగులకు వెన్నుపోటు పొడవడమే మీ లక్ష్యం. అధికారం చేతిలో ఉందికదా అని ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అనుకుంటే ఎలా?' అని నిలదీశారు.

గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులే కాదు.. ఇవాళ ఏ ఉద్యోగి అయినా రోడ్డెక్కుతున్నారంటే కారణం మేనిఫెస్టోలో మీరు హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఉద్యోగులందరికీ వెన్నుపోటు పొడవటమే అన్నారు. మీరు అధికారంలోకి వస్తానే ఐఆర్ అన్నారు. పీఆర్సీ అన్నారు. తీరా చూస్తే ఏవీ లేవని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఉద్యోగులు ఆందోళన చేస్తున్న సమయంలో మహిళా ఉద్యోగిని పోలీసులు ఈడ్చుకెళ్తున్న ఫొటోను ట్యాగ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సచివాలయ వ్యవస్థపై కక్ష**

మీరు సీఎం సీట్లోకి వచ్చిన తొలి రోజు నుంచే.. మేం దేశంలో ఎక్కడా లేని విధంగా, పరిపాలనలో విప్లవాత్మక చర్యగా తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయాలపై కక్షగట్టారు. గ్రామ స్థాయిలోనే 540కి పైగా సేవలందించిన, మా మానస పుత్రికలైన గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ నిర్వీర్యమే లక్ష్యంగా.. ఆ వ్యవస్థలపై నిరంతరం దాడి చేస్తూనే ఉన్నారు. గ్రామ స్వరాజ్యం కనబడకుండా చేసేందుకు కుట్రలు పన్నుతూనే ఉన్నారు. ఒకే నోటిఫికేషన్‌తో దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 1.34 లక్షల శాశ్వత



ఉద్యోగాలను, వలంటీర్ల రూపంలో మరో 2.6 లక్షల ఉద్యోగాలను గ్రామ, వార్డు స్థాయిలో పారదర్శక పాలన కోసం మేం సృష్టించాం.

హేతు బద్ధీకరణ పేరుతో మీరు శాశ్వతంగా 30 వేల ఉద్యోగాలకు ఎసరు పెట్టడమే కాకుండా, వలంటీర్లకు మేం ఇచ్చే రూ.5 వేల జీతాన్ని రూ.10 వేలు చేస్తామంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక వారికీ వెన్నుపోటు పొడిచారు. ఇప్పుడు వలంటీర్లు అందించే సేవలనూ సచివాలయాల ఉద్యోగుల నెత్తిమీద పెట్టి, మోయలేని పని భారాన్ని మోపారు. పారదర్శకతకూ, ఇంటి వద్దకే పాలనకూ తెరదించారు. మీరు పెడుతున్న కష్టాలు, వేధింపులు భరించలేక ఒత్తిడికి గురై కొందరు, బలవన్మరణానికి పాల్పడి మరికొందరు.. ఇలా ఈ రెండున్నరేళ్ల మీ దుర్మార్గ పరిపాలనలో ఏకంగా సుమారు 100 మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు.

మరి ఇన్ని కష్టాలు పడుతున్నప్పుడు, వారి బాధలు వినాలనే ఉద్దేశం మీకు లేనప్పుడు, వారు శాంతియుత ఆందోళన ద్వారా తమ గొంతు వినిపించాలనుకోవడం తప్పు ఎలా అవుతుంది? ఈ లాఠీఛార్జి ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించడమే కాకుండా, ఉద్యోగులకు క్షమాపణ చెప్పండి. వారిపై విధించిన సస్పెన్షన్లను బేషరతుగా ఎత్తివేయండి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

**గ్రామ--వార్డు సచివాలయాల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం**

ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు వారి జగనన్నగా నేను హామీ ఇస్తున్నాను. దేవుడి దయ, ప్రజలందరి ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే గ్రామ-వార్డు సచివాలయాల వ్యవస్థను మునుపటి కంటే మరింత బలోపేతం చేస్తాం. తద్వారా గ్రామ స్వరాజ్యం మూడు పువ్వులు - ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది, మాట ఇస్తే, మాటమీద నిలబడే విశ్వసనీయ పాలన మళ్లీ ఉజ్వలిస్తుంది. ఉద్యోగులు తమ బాధ్యతలను గొప్పగా నిర్వర్తించేలా, ప్రజలకు అద్భుతమైన సేవలు మళ్లీ అందేలా, దేశం అంతా మన వైపు చూసేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే రెండున్నరేళ్లు అయిపోయింది. ఇక మిగిలింది రెండున్నరేళ్లు మాత్రమే. కళ్లు మూసుకుంటే ఆ కాలం కూడా ఇట్టే గడిచి పోతుంది. మన అందరి ప్రభుత్వం తప్పక వస్తుంది. తప్పకుండా మీకు న్యాయం జరుగుతుంది.

# కమ్యూనిస్ట్ పార్టీలతో జగన్ ములాఖత్

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జాతీయ రాజకీయ వ్యూహంలో వస్తున్న మార్పులను స్పష్టంగా సూచిస్తున్నాయి. ఓడిపోయాక కూడా జగన్ రెడ్డి విధానాలను, శైలిని అత్యంత తీవ్రస్థాయిలో విమర్శిస్తూ వచ్చిన సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, అనూహ్యంగా నేరుగా తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. తమ పార్టీ నిర్వహించే సదస్సుకు హాజరు కావాలంటూ జగన్‌ను ఆయన ఆహ్వానించడం కేవలం ఒక సాధారణ మర్యాదపూర్వక భేటీ ఎంతమాత్రమూ కాదు. గతంలో సీపీఐ జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎన్నో కీలక సదస్సులు, చర్చా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, వైఎస్సార్‌సీపీని , జగన్ రెడ్డిని ఏనాడూ భాగస్వామ్యంగా ఆహ్వానించిన దాఖలాలు లేవు. అలాంటిది ఇప్పుడు రాత్రికి రాత్రే సీపీఐ వైఖరిలో ఈ మార్పు రావడానికి వెనుక జాతీయ స్థాయి ఇండియా కూటమి అగ్రనేతల స్పష్టమైన సూచనలు ఉన్నాయనేది బహిరంగ రహస్యం. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే క్రమంలో, ఏపీలో వైఎస్సార్‌సీపీని మెల్లగా కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమి వైపునకు తిప్పుకునేందుకు కమ్యూనిస్టులను దూతలుగా వాడుకుంటున్నారనే సంకేతాలు కనిపిస్తున్నాయి. మరోవైపు జగన్ రెడ్డి కూడా ఈ పరిణామాలను తన రాజకీయ రక్షణ కవచంగా, వ్యూహాత్మక ఆయుధంగా మలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సఖ్యతగా ఉంటూ తనపై ఉన్న కేసులు, ఇతర అంశాల్లో లబ్ధి పొందిన జగన్, ఇప్పుడు రాష్ట్రంలో అధికారం కోల్పోయాక జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుంటున్నారు. కమ్యూనిస్టులతో వేదికలు పంచుకోవడం ద్వారా, అవసరమైతే తాము కాంగ్రెస్‌తో జతకట్టడానికి కూడా సిద్ధమేనన్న సంకేతాలను ఢిల్లీలోని బీజేపీ పెద్దలకు పంపుతూ ఒకరకమైన రాజకీయ బ్లాక్‌మెయిలింగ్ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది.



తమ కేసులు, వ్యవహారాల విషయంలో ఈడీ దూకుడును తగ్గించాలన్నది ఆయన ప్లాన్ కావొచ్చు. సీపీఐ నాయకులను సజ్జల రామకృష్ణారెడ్డి వెంటబెట్టుకుని స్వయంగా జగన్ వద్దకు తీసుకు వచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ ప్రభుత్వంపై వామపక్షాలు నిరంతరం పోరాటాలు చేయగా, మారిన రాజకీయ సమీకరణాలతో ఇప్పుడు అదే వామపక్ష నేతలను సజ్జల తాడేపల్లి గడప తొక్కించి అధినేతతో ముచ్చటించేలా చేయడం వెనుక ఏదో ఒక ప్రతిపక్ష ఐక్యత వ్యూహం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఆహ్వానం వరకు బాగానే ఉన్నా.. విజయవాడలో జరిగే రౌండ్ టేబుల్ భేటీకి జగన్ స్వయంగా హాజరయ్యే అవకాశాలు లేవు. ఉమ్మడి వేదికలపైకి రావడం గానీ, ఇతర పార్టీలు నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాలకు స్వయంగా వెళ్లి కూర్చోవడం గానీ జగన్ రాజకీయ శైలిలో ఎన్నడూ కనిపించని వ్యవహారం. సీపీఐ నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి వైఎస్సార్‌సీపీ తరఫున ఒక అధికారిక ప్రతినిధి బృందాన్ని పంపిస్తారా అన్నది కూడా క్లారిటీ లేదు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రజా సమస్యలపై అందరితో కలిసి పనిచేయడానికి సానుకూలత వ్యక్తం చేసిన జగన్.. ఏదైనా ఉంటే తమ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనాలి కానీ.. తాము వేరే వారి కార్యక్రమాల్లో పాల్గొనడం ఏమిటని అనుకుంటారు. జగన్ రెడ్డి అనుసరిస్తున్న ఈ రాజకీయ విధానం అత్యంత ప్రమాదకరమైన మలుపులకు దారితీసే అవకాశం ఉంది. ఒకవైపు కాంగ్రెస్ పార్టీతో తమకున్న పాత వైరాన్ని, విభజన మచ్చను పక్కనబెట్టి సొంత ప్రయోజనాల కోసం దొడ్డిదారిన పొత్తులకు పావులు కదపడం ద్వారా ఆయన తన సిద్ధాంత రాహిత్యాన్ని బయటపెట్టుకుంటున్నారు. సీపీఐ రామకృష్ణ రాయబారంతో ప్రారంభమైన ఈ ప్రహసనం.. రేపటి రోజున వైఎస్సార్‌సీపీని కాంగ్రెస్ కూటమిలో భాగస్వామిగా నిలబెట్టే దిశగా సాగుతున్న మొదటి అడుగు అనడంలో సందేహం లేదు. బీజేపీపై ఒత్తిడి పెంచడానికి ఒకవైపు కమ్యూనిస్టులను వాడుకుంటూనే, మరోవైపు రాబోయే రోజుల్లో కేంద్రంలో అధికారం మారితే తమ ఉనికిని కాపాడుకోవడానికి జగన్ వేస్తున్న ఈ రాజకీయం ఎలాంటి ఫలితాలను ఇస్తుందో వేచి చూడాలి.

# ఏటీఎంలలో దుర్గమ్మ ప్రసాదం

**విజయవాడ :** రాష్ట్రంలో మొదటిసారిగా దుర్గమ్మ దేవస్థానంలో ప్రసాదం ఏటీఎంను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. భక్తులు ప్రసాదం కౌంటర్ల వద్ద గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే శ్రమ లేకుండా లడ్డూ ప్రసాదాన్ని పొందేందుకు ఈ ఆధునిక సాంకేతికత ఎంతో దోహదపడుతుందన్నారు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ రామచంద్ర మోహన్. జఖఎ ద్వారా డిజిటల్ చెల్లింపులు జరిపి క్షణాల్లో ప్రసాదం పొందేలా రూపొందించారు. ప్రస్తుతం ట్రయల్ రన్ గా ఏర్పాటు చేశామని..పనితీరు పరిశీలించిన తర్వాత భక్తుల రద్దీ అధికంగా ఉండే ఇతర ప్రాంతాల్లోనూ మరిన్ని యంత్రాలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాం అన్నారు. ఉత్సవాల రద్దీ సమయంలోనే కాదు సాధారణ రోజుల్లోనూ సులువుగా లడ్డూ ప్రసాదం పొందొచ్చన్నారు. మరోవైపు ఫేక్ పూజా టికెట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్. దేవాలయ దర్శనాలు, సేవల పేరిట దళారుల ప్రమేయాన్ని ఉపేక్షించేది లేదన్నారు. విజయవాడలో ఇటీవల వెలుగుచూసిన ఫేక్ పూజా టికెట్ల వ్యవహారంపై దేవస్థానం అధికార యంత్రాంగం తక్షణమే అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేసిందని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయ సేవలను కేవలం ప్రభుత్వం, దేవస్థానం అధికారికంగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్లు, డిజిటల్ యాప్‌లు , అధీకృత కౌంటర్ల ద్వారా మాత్రమే పొందాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పారదర్శకంగా సేవా టికెట్లు పొందాలని, దళారులను ప్రోత్సహించవద్దన్నార. ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. సామాన్య భక్తునికే అగ్రస్థానం కల్పించే దిశగా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. రద్దీ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, ప్రసాద వితరణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎండ, వర్షాల బారిన పడకుండా షెడ్ల నిర్మాణం, నిరంతర పర్యవేక్షణకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా దర్శనం చేసుకుని వెళ్లేలా ప్రణాళికలు రూపొందించామని, ఉత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులందరూ అధికార యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు..



-మొదటిపేజీ తరువాయి

విభాగం డైరెక్టర్ జనరల్ సి. అరుణ్ బాబు పర్యవేక్షణలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. జాయింట్ ఫుడ్ కంట్రోలర్ బి. శ్రీనివాస్ నేతృత్వంలోని బృందాల్లో 40 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, 13 మంది అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు పాల్గొన్నారు. నిబంధనలు పాటించని కారణంగా మూసివేసిన వాటిలో అనకాపల్లిలోని ఓ ధాబా, నెల్లూరు జొన్నవాడ రోడ్డులోని మరో ధాబా, నెల్లూరు ట్రంక్ రోడ్డులోని ఓ హోటల్, విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని టిఫిన్ సెంటర్, తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ భోజనశాల ఉన్నాయి. వీటితో పాటు, స్వల్ప ఉల్లంఘనలు గుర్తించిన మరో 45 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. వివిధ రకాల నిబంధనల ఉల్లంఘనల కింద మొత్తం 30 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మూసివేసిన హోటళ్ల యాజమాన్యాలు ఆహార భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన మార్పులు చేసుకోవాలని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాతే తిరిగి తెరుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులోనూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి



అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు. స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సర్కార్ చర్యలు

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేలా నోషనల్ ఇంక్రిమెంట్లు, పదోన్నతులు, సెలవులు, కారుణ్య నియామకాలపై వేగంగా అడుగులు వేస్తోంది. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ సానుకూల నిర్ణయాలు తీసుకుంటోంది. స్వర్ణ వార్డుల్లో పనిచేస్తున్న నాలుగు కేటగిరీల ఉద్యోగుల పదోన్నతులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ప్రమోషన్ ఛానళ్లపై జీవో 244ను జారీ చేసింది. ఖాళీలను క్రమబద్ధీకరించి కొత్తగా 815 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను ఏర్పాటు చేసింది. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు పదోన్నతులు కల్పిస్తామని, ఆ ఖాళీలను వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలతో భర్తీ చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీల 815 పోస్టులను గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కు అప్‌గ్రేడ్ చేశారు. దీనివల్ల రెండు కేటగిరీల్లో 1,630 మందికి ప్రమోషన్లు రానున్నాయి. మిగిలిన రెండు కేటగిరీల ఉద్యోగుల పదోన్నతులపై కమిటీ సిఫార్సులు రాగానే నిబంధనలు జారీ చేస్తామన్నారు. ఆరేళ్ల పాటు ఒకే పోస్టులో పనిచేసిన 1.14 లక్షల మంది ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను అమలు చేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వంపై రూ.150 కోట్ల అదనపు భారం పడుతోంది. నోషనల్ ఇంక్రిమెంట్లపై ఆర్థిక శాఖ నివేదిక అందిన వెంటనే తుది నిర్ణయం తీసుకోనున్నారు. వీటి వల్ల సుమారు రూ.2,500 కోట్ల భారం పడుతుందని అంచనా వేశారు. శాఖలోని 18 కేడర్లకు ప్రమోషన్ ఛానళ్లు ఏర్పాటు చేసి ఇప్పటికే 14,331 మందికి పదోన్నతులు కల్పించారు. ఏఎన్ఎంలు, ఎనర్జీ, వెల్ఫేర్, ఇంజినీరింగ్, వ్యవసాయ, ఉద్యాన తదితర అసిస్టెంట్లకు మాతృశాఖల్లో ప్రమోషన్లు ఇచ్చారు.

**కారుణ్య నియామకాలు**

ఉద్యోగుల పని ఒత్తిడిని తగ్గించేందుకు జిల్లా స్థాయిలో కమిటీలు, గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో విధులు కేటాయించవద్దని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఆటోమేటిక్ క్యాజువల్ లీవ్‌లకు ఆమోదం తెలుపుతూ, అర్హత మేరకు ఆర్జిత సెలవులు అమలు చేస్తున్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా స్వర్ణ సిబ్బందికి మరణ ప్రయోజనాలు అందిస్తున్నారు. ఇప్పటికే అర్హులైన 121 మందికి కారుణ్య నియామకాలు కల్పించారు.

# వేడంగి పాలెం సొసైటీకి అభివృద్ధిలో మంచి పేరు తేవాలి

**నూతన పాలకవర్గం అభినందన సభలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ బోనం చినబాబు**

**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 27.** గత 60 సంవత్సరాలుగా రైతులకు ఎన్నో సేవలందిస్తున్న వేడంగి పాలెం కోపరేటివ్ సొసైటీని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం మరింత అభివృద్ధి చేసి మంచి పేరు తేవాలని పాలకొల్లు నియోజకవర్గం జనసేన కన్వీనర్ బోనం వెంకట నరసయ్య (చినబాబు) అన్నారు. పోడూరు మండలం వేడంగి పాలెం లో ఇటీవల నూతనంగా నియమింపబడి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సొసైటీ చైర్మన్ రవీంద్ర ప్రసాద్ కు సభ్యులు గుడాల శివప్రసాద్ కొండేటి నాగ దుర్గ ప్రసాద్ లకు జరిగిన సన్మాన,అభినందన సభలో బోణం చినబాబు మాట్లాడుతూ రైతులకు రుణాలు ఇస్తూ రికవరీ చేస్తూ రైతుల మన్ననలు పొందాలన్నారు. సొసైటీ ఆర్ధికంగా బలపడటానికి తగిన కృషి చెయ్యాలన్నారు. వేడంగి పాలెం సొసైటీ అధ్యక్ష పదవి జనసేనకు కేటాయించి ఇస్తామని చెప్పిన మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు అన్న మాట ప్రకారం కేటాయించి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రధాని మోడీ సహకారంతో తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పూర్తి అండదండలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని చక్కగా నడిపిస్తున్నారన్నారు. మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు నిరంతరం శ్రమించి అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ముందంజలో ఉంచుతున్నారన్నారు. ఇదే విధంగా కూటమి ఐక్యత నాయకుల మధ్య ఇదే విధంగా కొనసాగాలన్నారు. స్థానిక ఎన్నికల్లో అరమ రికలు లేకుండా కృషి చేసి కూటమి నాయకులు విజయం సాధించాలన్నారు. పాలకొల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కోడి విజయ భాస్కర్ మాట్లాడుతూ సొసైటీ నూతన పాలకవర్గం సొసైటీ పరిధిలోని రైతులకు చక్కటి చేవనందించి రైతుల మన్న నలు పొందాలన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలోనూ ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నారని ముఖ్యంగా రైతులకు అవసరమైన కాలువలపై వంతెన నిర్మాణం కాలువల వెంబడి రోడ్డు నిర్మాణాలు రక్షణ గోడలు రేవుల నిర్మాణం కోట్ల రూపాయలతో చేపడుతున్నారన్నారు. జనసేన జిల్లా ప్రచార విభాగం కోఆర్డినేటర్ తులా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ నిమ్మల రామానాయుడు సొసైటీల అభివృద్ధికి చేయూతనిస్తూ ఎటువంటి వివాదము లేకుండా సొసైటీలకు పర్సన్ ఇన్ చార్జ్ లను నియమించడం అభినందనీయమన్నారు. మంత్రి వర్యులు ఇచ్చిన మాట ప్రకారం వేడంగి పాలెం సొసైటీని జనసేనకు కేటాయించడం జరిగిందన్నారు. నూతన పాలక వర్గం కూటమి తమపై నమ్మకాన్ని నిలిపేలా పని చెయ్యాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ అటవీ శాఖ పర్యావరణం మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ అటవీ శాఖ పర్యావరణ శాఖ



అభివృద్ధిలో సౌకర్యాల కల్పనలో ఎంతో పేరు పొందుతున్నార న్నారు. అటవీ ఉత్పత్తులు అమ్ముకోవడానికి సరైన రహదారి సౌకర్యం లేని గిరిజన ప్రాంతాలకు రోడ్లు నిర్మింపజేయటం, పంచాయతీ రాజ్ శాఖ నుండి గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన పార్టీ పటిష్టతకు జనసైనికులుగా తాము పనిచేయడానికి ఎంతో గర్వపడుతున్నామన్నారు. నూతన సొసైటీ చైర్మన్ లంకలపల్లి రవీంద్ర ప్రసాద్ సొసైటీని మరింత అభివృద్ధి లోకి నడిపించి నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన క్లస్టర్ ఇంచార్జ్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ వేడంగి వేడంగి పాలెం గ్రామాలలో కూటమి నాయకులు ఐక్యతతో ముందుకెళ్లడం అభినందనీయమని స్థానిక ఎన్నికలలో ఇదే వరవడి కొనసాగించాలన్నారు. సొసైటీ నూతన పాలకవర్గానికి కూటమి నాయకులు రైతులు అండగా నిలిచి సహకరించాల న్నారు. టిడిపి మండల అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు మాట్లాడుతూ సొసైటీకి ఆర్థికంగా బలపడటానికి డిపాజిట్లు సేకరించాలని అదేవిధంగా రైతులకు రుణాలు అందించడంలోనూ వాటిని తిరిగి వసూలు చేయడంలోనూ ముందంజలో ఉండాలన్నారు. జనసేన నాయకురాలు రియా మాట్లాడుతూ నియోజకవర్గంలో కూటమి నాయకులను సమన్వయం చేస్తూ ఐక్యతతో ముందుకు నడిపిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు అభినందనీయులన్నారు సొసైటీ నూతన పాలకవర్గం సొసైటీ కి వచ్చే రైతులను గౌరవంగా చూస్తూ వారికి అవసరమైన సేవలను సిబ్బందితో సమయానికి అందిస్తూ రైతుల మన్ననలు పొందాలన్నారు. బిజెపి నాయకులు జక్కంశెట్టి కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు సొసైటీ నూతన అధ్యక్షులు లంకలపల్లి రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షునిగా తనను నియమించి తనకు అవకాశం ఇచ్చిన మంత్రి మిమ్మల రామానాయుడు కు తమ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు తనను ఈ పదవిలో నియమించడానికి కారకులైన నియోజకవర్గ కన్వీనర్ బోనం చినబాబు ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తులా రామలింగేశ్వరరావు లకు తనను వెన్నంటి ఉంటున్న జనసేన టిడిపి బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.



సొసైటీ భవనం పైన రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదన ఉన్నదని తమ కాలంలో ఆ ప్రతిపాదన పూర్తి చేస్తామని సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పాలకవర్గం సభ్యులు గుడాల శివ ప్రసాద్ మాట్లాడుతూ తమ నామినేటెడ్ పదవులను అలంకారప్రాయంగా భావించమని ఇచ్చిన పదవులకు పూర్తి న్యాయం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. వేడంగి పాలెం కోఆపరేటివ్ సొసైటీ అభివృద్ధికి శక్తీ వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. సొసైటీ సభ్యులు కొండేటి నాగ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు పంట రుణాల మంజూరులోనూ ఎరువుల ఖమ్మకంలోనూ ముందంజలో ఉంచడానికి కృషి చేస్తామన్నారు. పాలకవర్గ అధ్యక్షులు సభ్యులను నియోజకవర్గ నుండి వచ్చిన కూటమి నాయకులు మండలం నుండి పాల్గొన్న కూటమి నాయకులు స్థానిక పెద్దలు పూలమాలలు శాలువాలు జ్ఞాపికలతో భారీ ఎత్తున సన్మానించారు. మండల టిడిపి కార్యదర్శి శీలం శ్రీనివాసరావు టీడీపి నియోజకవర్గం నాయకులు పాలవలస తులసీరావు పెచ్చెట్టి బాబు దాసరి రత్నరాజు మామిడిశెట్టి పెద్దిరాజు పూతినీడి చింతారావు కుక్కల మునీంద్రరావు కుక్కల సత్యనారాయణ మేడిశెట్టి బుజ్జి జనసేన నియోజకవర్గ నాయకులు మానేపల్లి శ్రీధర్ అంబటి విజయ్ బండారు రాజేష్ వీరగొమ్ముల బుజ్జి బొలిశెట్టి నాగరమేష్ దూసనపూడి దొరబాబు యర్రంశెట్టి నర్సింహారావు కొర్రకూటి హరి రేఖపల్లి శ్రీనివాసరావు టిడిపి నాయకులు దేవళ్ల ప్రసాద్ కుక్కల సత్యనారాయణ పాలవలస తులసిరావు దూబా వెంకటేశ్వరరావు గుడాల నారాయణరావు బాలం పురుషోత్తం కొమ్ముల దినేష్ సామా చంద్రశేఖర్ వల్లూరి ధనంజయ లంకలపల్లి గంటయ్య గ్రామ పెద్దలు సొసైటీ కార్యదర్శి పి రామకృష్ణ సిబ్బంది ఈ సభలో పాల్గొన్నారు.

## పొందూరు మాజీ ఎంపీపీ ఉషారాణికి ఘన సత్కారం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం పట్టణంలో జరిగిన కళింగ ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో పొందూరు మండల మాజీ ఎంపీపీ కిల్లి ఉషారాణి ఘన సత్కారాన్ని అందుకున్నారు. ఐదేళ్ల పాటు ఆమె చేసిన సేవలకు గాను ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి .యూ.సి చైర్మన్ కూన రవికుమార్, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు,మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సతీమణి తమ్మినేని వాణి ఈ సందర్భంగా కిల్లి ఉషారాణినిను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కళింగ ఆత్మీయ అభినందన సభలో ఘనంగా సత్కరించినందుకు నిర్వాహకులకు, ప్రముఖులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి అందిస్తున్న ప్రోత్సాహం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సత్కారం తనకు ఎంతో ఆనందాన్ని, ప్రోత్సాహాన్ని అందించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు సనపల అన్నాజీ, సూర శ్రీనువాసరావు, పప్పుల రమేష్ కుమార్, పైడివేను,తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరసన

## ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన



**బనగానపల్లె:సెప్టెంబర్ =27 ప్రజాజ్యోతి బనగానపల్లె:** వీఆర్ఏల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బనగానపల్లె మండల వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏలు ఒంటికాలిపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ తరహాలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వన్టైం సెటిల్మెంట్ ద్వారా వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులైన వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.11 రోజులుగా నిరసన కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో, తమ సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు ఒంటికాలిపై నిలబడి నిరసన చేపట్టామని వీఆర్ఏలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు గౌస్ పీర, తలారి బాలుడు, తలారి సుబ్రహ్మణ్యం, ఖ. హరిబాబు, తలారి ప్రసాద్, తలారి శ్రీనివాసులు తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు సేవలు మరువలేనివి

**సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్**



**కూనవరం: సెప్టెంబర్ 27. ప్రజా జ్యోతి** సీపీఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాసరావు పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తగా అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. ఇటీవల మృతి చెందిన కర్నాటి శ్రీనివాసరావు దశదిన కర్మ కార్యక్రమం కూనవరం మండలంలోని గొమ్ము అయ్యవారిగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మొదట పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరంజిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు కుమారులు మోహన్,ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. బాబు బొర్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు హాజరై శ్రీనివాసరావుకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ శ్రీనివాసరావు సీపీఎం పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేశారని తెలిపారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందుండేవారని, ముఖ్యంగా ప్రజా సమస్యలపై నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలను సమీకరించడంలో కీలక పాత్ర పోషించేవారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పార్టీ నిర్వహించే పోరాటాల్లో శ్రీనివాసరావు క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. పార్టీని గ్రామస్థాయిలో విస్తరించడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. కార్యకర్తగా, పార్టీ నాయకత్వంపై విశ్వాసంతో పనిచేస్తూ సహచరులతో స్నేహపూర్వకంగా మెలిగేవారని గుర్తు చేశారు.శ్రీనివాసరావు అకాల మృతి సీపీఎం పార్టీకి, పార్టీ శ్రేణులకు, ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని బొప్పెన కిరణ్ అన్నారు. ఆయన లేని లోటును పూడ్చలేనప్పటికీ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు శ్రీనివాసరావు సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, లోతా రామారావు, న్యాయవాది రవితేజ పల్లపు వెంకట్, సీసం. సురేష్, పూనెం ప్రదీప్,పులి సంతోష్, పాయం సీతారామయ్య, కొమరం పెంటయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, తమ్మయ్య, ఐ. వెంకటేశ్వరావు,నాగమణి,అమ్మాజి, జయసుధ పాయం సత్యనారాయణ , కుమారురు మోహన్, సందీప్, సోదరుడు నారాయణరావు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు బీసీ బిడ్డను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే నిజమైన నాయకత్వానికి గౌరవం

**వైసీపీ నాయకుల విమర్శలకు టీడీపీ నేతల ఘాటు సమాధానం**

**గుంతకల్లు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** వైసిపి నాయకులు బీసీ బిడ్డను గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే నిజమైన నాయకత్వానికి గౌరవం ఉంటుందని వైసీపీ నాయకులు చేసిన విమర్శలకు టీడీపీ నాయకులు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గుంతకల్లు మండల జడ్పీటీసీ కదిరప్ప మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానం, 2019 ఎన్నికల్లో తాను చేసిన కృషి, మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డితో తనకు ఉన్న రాజకీయ అనుబం ధంపై పలు వ్యాఖ్యలు చేశారు. జడ్పీటీసీ కదిరప్ప మాట్లాడుతూ.. “వైసీపీ పార్టీకి ఉనికి లేని సమయం లోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్గా ఉన్నప్పటికీ, రైతుగా, మండల నాయకు డిగా వైసీపీ కోసం సుమారు 16 సంవత్సరాలు పనిచేశా ను. గుంతకల్లు నియోజక వర్గ రాజకీయ చరిత్రలో గత 50 ఏళ్లలో ఒక రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భం లేదనే భావనతో, బీసీ బిడ్డలమైన మేము ఒక రెడ్డి ఎమ్మెల్యేగా ఎలా పనిచేస్తారో చూడాలనే ఉద్దేశంతో 2019 ఎన్నికల్లో వెంకట్రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేం దుకు కృషి చేశాం” అని అన్నారు. 2019 ఎన్నికల్లో వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్యేగా గెలవడానికి నేను నా ఆస్తులను అమ్ముకుని మరీ ఖర్చు చేశాను. ఈ విషయం పల్లెల్లోకి వెళ్లి అడిగితే ప్రజలకు, ఆయనకు కూడా బాగా తెలుసు. ఇప్పుడు ఆయన నాకు ఏదో సేవ చేశానని, ఆర్థిక సహాయం చేశానని చెప్పడం బాధా కరం” అని కదిరప్ప పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తనకు పదవి ఇచ్చినప్పటికీ, వాస్తవ అధికారాన్ని మాత్రం తన చేతుల్లో ఉంచుకున్నా రని ఆయన ఆరోపించారు. “కనీసం ఒక పల్లెటూరులో జడ్పీటీసీగా ఇద్దరు వాలంటీ ర్లను మార్చే స్థాయి కూడా నాకు లేకుండా చేసి అవమా నించారు. అదే మీ తోటి రెడ్డి చెప్పగానే ఒక బీసీ వైసీపీ నాయకుడి



పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారనే కారణంతో ఇద్దరు వాలంటీ ర్లను మార్చేశారు. ఇది మీ రాజకీయ విధానానికి నిదర్శనం” అని విమర్శిం చారు. అనంతరం టీడీపీ నాయకుడు రామన్న చౌదరి మాట్లాడుతూ.. “మీ కూతురిని కాదని ఒక బీసీ బిడ్డను గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ నాయకు లు ప్రకటిస్తే, అప్పుడు నిజమైన నాయకులకు చేసిన మేలు ఏమిటో తెలుస్తుంది” అంటూ మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అలాగే బీసీలపై వివక్ష చూపుతున్నారంటూ కదిరప్ప ఆరోపించారు. “అధికారం ఉంది కదా అని బీసీలను అణగదొక్కడం సరైన రాజకీయ విధానం కాదు. ఈరోజు మీ వెంట బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఎవరూ లేరని ప్రజలు గమనిస్తున్నారు” అని అన్నారు. వెంకటంపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.5 లక్షలతో పని చేపడదా మని ప్రయత్నించినప్పుడు మాజీ ఎమ్మెల్యే వెంకట్రాం రెడ్డి తిరస్కరించారని కదిరప్ప ఆరోపించారు. అలాగే పేదలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేటాయించిన స్థలాలకు సంబంధించి కూడా ఆయన పలు ఆరోపణలు చేశారు. “రెండు సెంట్ల స్థలాల్లో నిర్మించిన పునాదులను తొలగించి, ప్రజలకు నష్టం కలిగించేలా కొందరు వైసీపీ నాయకులు వాటిని ఆక్రమిం చుకున్నారని ప్రజల్లో ఆరోపణలు ఉన్నాయి. అలాంటి స్థలాన్ని నాకు కూడా అమ్మేందుకు ప్రయత్నించారు” అని అన్నారు. తనపై చేసిన “అమ్ముడుపోయారు” అనే విమర్శలపై స్పందిస్తూ కదిరప్ప.. “కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి వచ్చినప్పుడు మీరు నాకు ఏదైనా ఇచ్చి ఉంటే, ఆ రోజు నేను అమ్ముడుపోయినట్టే. కానీ ఇప్పుడు నాకు అమ్ముడుపో యానని చెప్పడం విడ్డూరం గా ఉంది” అని అన్నారు. చివరగా టీడీపీలో చేరడానికి గల కారణాన్ని వివరిస్తూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గెలవకముందే ఆయన మనస్తత్వం, ప్రజల పట్ల ఆయన వ్యవహరించే తీరు నచ్చి తెలుగుదేశం పార్టీలో చేరాను. ఆయనపై ఉన్న అభిమానంతోనే టీడీపీలోకి వచ్చాను” అని కదిరప్ప స్పష్టం చేశారు.


# పొందూరు మాజీ ఎంపీపీ ఉషారాణికి ఘన సత్కారం

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**శ్రీకాకుళం పట్టణంలో జరిగిన కళింగ ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో పొందూరు మండల మాజీ ఎంపీపీ కిల్లి ఉషారాణి ఘన సత్కారాన్ని అందుకున్నారు. ఐదేళ్ల పాటు ఆమె చేసిన సేవలకు గాను ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి .యూ.సి చైర్మన్ కూన రవికుమార్, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు,మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సతీమణి తమ్మినేని వాణి ఈ సందర్భంగా కిల్లి ఉషారాణినిను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కళింగ ఆత్మీయ అభినందన సభలో ఘనంగా సత్కరించినందుకు నిర్వాహకులకు, ప్రముఖులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి అందిస్తున్న ప్రోత్సాహం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజాసేవకు అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సత్కా రం తనకు ఎంతో ఆనందాన్ని, ప్రోత్సా హాన్ని అందించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు సనపల అన్నా జీ, సూర శ్రీనువాస రావు, పప్పుల రమేష్ కుమార్, పైడివేను, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా,ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ ప్రతిదులకు జాతీయ వైస్ చైర్మన్ మరియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రమాణస్వీకారం



**గుంతకల్లు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని కోర్టు రోడ్డు నందు ఉన్న రాష్ట్ర కార్యాలయం నందు అనంతపురం జిల్లా రాయదుర్గం, గుంతకల్లు, నియోజకవర్గాల, మండల, జిల్లా,ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ ప్రతిదులకు జాతీయ వైస్ చైర్మన్ మరియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయించా రు. ఈ కార్యక్రమంలో అధికారులతో సమన్వయం గా, పని చేసుకోవాలని, మానవ హక్కులకు భంగం కలిగినట్లయితే, వెంటనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి సమస్యలు పరిశించుకోడానికి కృషి చేయాలి, అవసరమైతే జిల్లా, జోనల్, రాష్ట్ర ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ ప్రతినిధు లకు సమాచారం ఇచ్చి, సమస్యను పరిష్కరించు కోవాలి. అలా గాని పక్షంలో, పోలీస్ వారికి ఫిర్యాదు చేసి, వారిపై చర్యలు తీసుకునే విధంగా చూడాలి తెలిపారు.

## శ్రీశైల దేవస్థానం, స్వామివార్ల సేవలో పీఠాధిపతులు



**నంద్యాల శ్రీశైలం:సెప్టెంబర్27 ప్రజాజ్యోతి** కర్ణాటకరాష్ట్రంలో ఉడిపి క్షేత్రంలోని ద్వైత సంప్రదాయ అష్టపీఠాలలో ఒకటైన పలిమారు మఠం ప్రధాన పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యాధీశ తీర్థ స్వాములవారు, ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ విద్యారాజేశ్వరతీర్థ స్వాములవారు ఇరువురూ ఈ రోజు (27.09.2026) శ్రీ స్వామిఅమ్మవార్లను సేవించుకున్నారు. కాగా ఈ ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతులవారికి ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి రాజగోపురం వద్ద ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు ఆలయ సంప్రదాయాను సారం ఆహ్వానం పలికారు. అనంతరం పీఠాధిపతుల వారు శ్రీ స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన జరిపించుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేదస్వస్తి నిర్వహించడం జరిగింది. పీఠాధిపతుల వారికి, ఉత్తరాధికారివారికి దేవస్థానం తరుపున వస్త్రసమర్పణను చేయడం జరిగింది. తరువాత పీఠాధిపతులిరువురూ, అందరికీ ఆశీర్వచనాలు అందజేశారు.

## నామా సురేంద్ర కుమార్ ను పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్



**తాళ్లపూడి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కెఎస్ జవహర్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. సురేంద్ర కుమార్ ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సురేంద్ర కుమార్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శలో నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షులు సిద్దన రాధాకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు ఆత్కూరి రాంబాబు, నీలం వీరభద్రరావు, తిరుమల శెట్టి సత్యనారాయణ, అక్కాబత్తుల లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపూడిలో ఘనంగా వినాయక నిమజ్జనం





**తాళ్లపూడి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలోని కోదండ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం ఆలయం వద్ద వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కమిటీ నిర్వహించిన వేలంపాటలో గ్రామానికి చెందిన ఇద్దరు భక్తులు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం వినాయక విగ్రహాన్ని రంగురంగుల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనంపై ఉంచి గ్రామంలో ఊరేగింపు ప్రారంభించారు.యువత, పెద్దలు, చిన్నారులు డప్పు వాయిద్యాలు, భక్తి పాటల నడుమ కోలాహలంగా వినాయకుడి ఊరేగింపులో పాల్గొన్నారు. తదనంతరం సంప్రదాయబద్ధంగా గోదావరి నదికి తరలించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, భక్తులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో!.. పోలీసులు సమన్వయంతో పనిచేయాలి!..

పోలవరంజిల్లా ఎస్పీ చక్రవర్తి!..





**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతోపాటు ప్రకృతి వైపరీత్యాలు సమయంలో సమన్వయంతో పనిచేసి ప్రజలకు భరోసా కల్పించేలా పోలీస్ శాఖ పనిచేయాలని,పోలవరం జిల్లా ఎస్పీ చక్రవర్తి సూచనలు చేశారు. ఆదివారం,పోలవరం జిల్లా ఎస్పీగా చక్రవర్తి నూతనంగా బాధ్యతల స్వీకరణ,అనంతరం వరద ముంపు ప్రాంతాలోని శబరి, గోదావరి, సంఘంలోని వరద ఉధృతిని పరిశీలించారు. శివాలయం సమీపంలో జనసంచారం కనిపించడంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కన్నాయి గూడెం, గ్రామంలోని ముంపును పరిశీలించారు. పోలీసు సిబ్బందికి పలుసూచనలు చేశారు.వరదముంపు మండలాల్లో ఆయన పర్యటించి, వరద పరిస్థితులను పరిశీలించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు సిబ్బందికి సూచించారు.వరదల కారణంగా ప్రభావితమయ్యే ప్రాంతాలపై ప్రత్యేకదృష్టి సారించిన ఎస్పీ చక్రవర్తి,ముంపు మండలాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. వరదముప్పు ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటిఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుచర్యలు చేపట్టాలనిసూచించారు.వరదల సమయంలో ప్రజలప్రాణ,ఆస్తి రక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని ఎస్పీ సూచించారు. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనావేస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యల్లో పోలీసు సిబ్బంది చురుగ్గా పాల్గొనాలని సూచించారు. అత్యవసర సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యంజరగకుండా చూడాలని ఆదేశించారు జారీచేశారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, వరదల సమయంలో వదంతులను నమ్మకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగావరదల సమయంలో ప్రజలకుఅండగా నిలవడం పోలీసుశాఖ బాధ్యత అని పేర్కొంటూ,పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో,ప్రజలకు భరోసా కల్పించేలా పోలీసు శాఖ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, వరరామచంద్రాపురం, ఎస్సై ఎస్.కె సాధిక్, కూనవరం, వరరామచంద్రాపురం, పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.

# మలకపల్లిలో యువకుడు అనుమానస్పద మృతి కేసు నమోదు



మృతుడు శివప్రసాద్ (ఫైల్ ఫోటో)



మురికి కాలువలో పడి ఉన్న శివప్రసాద్ మృతిదేహం

**తాళ్లపూడి ,సెప్టెంబర్ 27,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి. రామకృష్ణ తెలిపారు. మలకపల్లి గ్రామానికి చెందిన బొబ్బరాడ శివప్రసాద్ (31) వృత్తి రీత్యా డ్రైవర్‌గా చేస్తున్నాడని అదే గ్రామానికి చెందిన ఆళ్ల జ్యోతి (30) తరచుగా శివప్రసాద్‌కు ఫోన్ చేసి ఇబ్బంది పెడుతోందని మృతుడి తల్లి ఆరోపించారని అన్నారు. ఆదివారం ఉదయం పంచాయతీ గోడ పక్కన ఉన్న మురికి కాలువలో అనుమానాస్పద స్థితిలో శివప్రసాద్ మృతి చెంది కనిపించాడని తన కుమారుడి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆళ్ల జ్యోతి మరియు ఆమె కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం

హెలీప్యాడ్ ప్రజావేదిక స్థలాలను పరిశీలించిన కలెక్టర్



**బాపట్ల సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపల్లె పర్యటనకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. అక్టోబర్ 1న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదివారం పరిశీలించారు. ఆర్డీఓ బి.శ్రీదేవి, డీఎస్పీ అబ్దుల్ అజీజ్‌తో కలిసి హెలీప్యాడ్, ప్రజావేదిక, పార్టీ క్యాడర్ సమావేశానికి ప్రతిపాదించిన స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, పార్కింగ్, రవాణా తదితర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ తదితర అంశాల్లో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, డీఎల్‌డీఓ పద్మావతి, వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, తహశీల్దార్, ఎంపీడీఓ, టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, కుతమినాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల భద్రతపై ప్రత్యేక దృష్టి

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ ఉమామహేశ్వర్



**చీరాల సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందు కు ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఆదివారం చీరాల సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన. మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్షించిన ఎస్పీ.. అనంతరం పేరాల ఏఆర్ఎం హైస్కూల్‌తో పాటు ఇతర అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ ప్రాంతాలను గుర్తిస్తున్నామని ఎస్పీ తెలిపారు. రౌడీషీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచామని, ఎన్నికల సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇతర శాఖలతో సమన్వయంతో ఎన్నికల భద్రతా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి వార్డులో పోలీసులు పర్యటించి స్థానిక పరిస్థితులను అంచనా వేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని విధాలా అప్రమత్తంగా ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు.కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్, వన్‌టౌన్ సీఐ సోమశేఖర్, టూటౌన్ సీఐ శశికుమార్, రూరల్ సీఐ సుధాకర్, వన్‌టౌన్, టూటౌన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## తాడిపూడి లో మానవత ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**మానవత సేవలను కొనియాడిన సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు**



**తాళ్లపూడి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడిపూడి సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు హాజరయ్యారు. మానవత సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేదలకు అండగా నిలుస్తూ సంస్థ చేస్తున్న కృషి గొప్పదని ఆయన కొనియాడారు. సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై కమిటీ సభ్యులు చర్చించారు.అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన కరిబండి అంజిబాబు కుటుంబానికి మానవత సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తైలం పోశారావు ,జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, సెక్రెటరీ రామ్మోహన్, కోశాధికారి హనుమంతరావు, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అభివృద్ధి కమిటీ కన్వీనర్ సురేష్, సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు

## ఎటపాక మండలంలో జిల్లా ఎస్పీ కే. చక్రవర్తి పర్యటన

**పోలింగ్ కేంద్రాలు, జాతీయ రహదారి పరిశీలన**

**రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులకు కీలక ఆదేశాలు**





**ఎటపాక, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆదివారం పోలవరం జిల్లా ఎస్పీ కే. చక్రవర్తి ఎటపాక మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని లక్ష్మీపురం, బండిరేవు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కేంద్రాల వద్ద కల్పించాల్సిన మౌలిక వసతులు, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా టోల్ ప్లాజాతో పాటు పురుషోత్తపట్నం నుంచి బండిరేవు మధ్య ఉన్న ప్రధాన జాతీయ రహదారిని ఎస్పీ నిశితంగా తనిఖీ చేశారు. తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి, ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వేగ నియంత్రణ బోర్డులు, బారికేడ్ల ఏర్పాటు, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని స్థానిక సీఐ, ఎటపాక ఎస్సైలను ఆదేశించారు. ప్రజా రక్షణే ధ్యేయంగా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల కోసం తోట సుధాకర్ ప్రసాద్ పోరాటం స్ఫూర్తిదాయకం



**బాపట్ల సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ సాగించిన పోరాటం నేటి ఉద్యోగ సంఘాల నాయకులకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన 25వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం బాపట్ల రెవెన్యూ భవన్‌లో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీజేఏసీ అమరావతి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు.జిల్లా చైర్మన్ సి.హెచ్. సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత తోట సుధాకర్ ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయనతో పనిచేసిన సమకాలికులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆయన రాజీలేని వైఖరితో పనిచేశారని, ఉద్యోగుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని వక్తలు పేర్కొన్నారు.రెవెన్యూ, ఉద్యోగ సంఘాల కార్యకలాపాల్లో ఆయన అందించిన సేవలు ప్రత్యేక గుర్తింపు పొందాయని, ఆయన చూపిన మార్గంలో ఉద్యోగుల సమస్యలపై సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాల ఉద్యోగ సంఘ నాయకత్వం ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.ఇదే సందర్భంగా ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐఆర్) అంశంపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.ఓంకార్, సిటీ యూనిట్ జనరల్ సెక్రెటరీ ఏ.సుమంత్‌రాజ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరసింహారావు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సిద్ధయ్య, సత్యనారాయణ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకుడు రమేష్, వీఆర్‌ఓ సంఘ నాయకుడు టి.భాస్కరరావు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# చట్టం అతిక్రమిస్తే కఠిన చర్యలు

**దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా పోలీసుల కార్డన్ సెర్చ్**

**40 లీటర్ల నాటుసారా స్వాధీనం.. 200 లీటర్ల సారా ఊట ధ్వంసం**







**హోళగుంద, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్ –** దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలూరు, హోలహర్వి, చిప్పగిరి ఎస్సైలు, సిబ్బందితో కలిసి నెరనికి తండా గ్రామంలో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు ఎస్సై దిలీప్ కుమార్ గురజాల తెలిపారు.ఈ సందర్భంగా అనుమానితుల ఇళ్లతో పాటు నాటుసారా తయారు చేస్తున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల ఇళ్లను పోలీసులు తనిఖీ చేపట్టినట్లు తెలిపారు.తనిఖీల్లో రాక్య నాయక్ అనే వ్యక్తి తన పొలం సమీపంలో తయారు చేసిన 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే సుమారు 200 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జనసేన నాయకులు!..

**గోదావరి-శబరి వరదల నేపథ్యంలో విషజ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశంఉంది!..**

**అప్రమత్తంగా ఉండాలి!..**





**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఇటీవల భారీవరదలు, అత్యంతభారీవర్షాలు నేపద్యంలో, వరద ప్రభావిత ప్రాంతాల్లో విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, వైద్య,ఆరోగ్య,శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, వైద్య సిబ్బందిని కోరారు.ఆదివారం మండలం రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, నాయకులతో కలసి సందర్శించారు. ఇటీవల గోదావరి--శబరి నదులకు వరదలు వచ్చిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో విష జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయనసూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ నీలోఫర్,తో మాట్లాడి, ఆసుపత్రిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య సేవలు,మందుల నిల్వలు, రోగులకు అందుతున్న చికిత్స తదితర అంశాలపై వివరాలు అడిగితెలుసుకున్నారు.ముఖ్యంగా వరదల అనంతరం జ్వరాలు, అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అవసరమైన మందులను ముందుగానే తగినంతగా అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజలకు ఎలాంటి అనారోగ్య, సమస్యలు తలెత్తినా వెంటనే వైద్య సేవలు అందేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర మందులు, జ్వరాలకు సంబంధించిన మందులు, విషపూరిత పాముకాటుకు అవసరమైన వైద్య సామగ్రి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే పరిసర గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి,ప్రజలకు తాగునీరు, ఆహారం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు.వరద ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,జ్వరాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, సూచించారు. ఈ సందర్భంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ నిరంతరాయంగా వైద్య సేవలు అందిస్తున్నామని, ఏజెన్సీ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నప్పటికీ, రోజుకు సుమారు 100 నుంచి 150 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. అన్ని రకముల మందులు అందుబాటులోఉన్నాయని,వరదల కారణంగా గర్భిణీలను కోతులగుట్ట సి.హెచ్.సి,కి తరలించామని, అత్యవసర కేసులకు ప్రథమ చికిత్స అనంతరం కోతులగుట్ట సీ.హెచ్.సీ,కి తరలిస్తున్నామని వివరించారు. వైద్యసేవలు, మందుల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలు ఆశించిన స్థాయిలోఉన్నాయని తెలిసి జనసేన నాయకులు డాక్టర్ నీలోఫర్ మరియు సిబ్బందిని అభినందించారు. ముఖ్యంగా గర్భిణీలు,వృద్ధులు,జ్వరాలతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ పెదపెట్ల పవన్ కళ్యాణ్, మండల నాయకులు కెచ్చల పోసిరెడ్డి, సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్,కుడియం వెంకట్, మండల సహాయ కార్యదర్శులు మాచర్ల వేణుబాబు, ముంజపు శ్రీరామ్,సొంది మహేష్(పండు), సోడే సిద్దు, సోడే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకుల సమష్టి కృషితోనే పిల్లల భవిషత్తుకు బాట

**:-పాఠశాలల కమిటీ చైర్మన్ ఎన్నిక పదవి గురించి కార్యకర్తలకు దిశానిర్దేశం..**

**:-పాల్గొన్న మండల అశ్రీధ్యక్షులు చూడి సురేష్ నాయుడు, టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ మరియు సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు బోయ మారెప్ప**





**కౌతాళం,సెప్టెంబర్ 27ప్రజా జ్యోతి** ఆదివారం రోజున కౌతాళం మండలం నందు మండల తెదేపా కార్యాలయంలో కార్యకర్తలకు పాఠశాల చైర్మన్ పదవి గురించి దిశానిర్దేశం చేశారు. కూటమి నాయకుల సమష్టి కృషితోనే ఎన్నికలు ఏకిగ్రీవంగా మరియు సజావుగా సాగుతాయని దీనిని దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా ఎన్నిక చేసుకోవాలని అండగా ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి సహాయ సహకారలు అందిస్తారని, పాఠశాల పిల్లల భవిషత్తు మరియు అభివృద్ధి చైర్మన్ ద్వారానే జరుగుతుందని ప్రతి గ్రామములో విద్యనభ్యసించిన వారికే ప్రాముఖ్యత ఇవ్వాలని లేని పక్షంలో సమాజ సేవ పట్ల అవగాహన కలిగిన వారిని ఎన్నుకోవాలని హితువు చేశారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు రామలింగ అన్న,కురవ వీరేష్, కాత్రికి చంద్రన్న,సౌద్రి బసవరాజు,పట్టణ అధ్యక్షులు డా రాజనందు, సన్నప్ప, తిక్కయ్య,రైతు సంఘం అధ్యక్షులు గిరి, ముకన్న, సుభాన్, గొట్టయ్య మారెప్ప,నభీ సాబ్, నరసింహ, గుండప్ప, బసవరాజు, పక్కిరయ్య, మల్లేష్, సురేష్, శ్రీధర్, శివ, అయ్యప్ప, నరసప్ప, లింగేష్, నాగరాజు, జనసేన చిన్న, బిజెపి రమేష్, మొదలగు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## సమస్యలు పరిష్కరించమని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అరెస్టు సిగ్గుచేటు

**ఏఐవైఎఫ్ కడప జిల్లా కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్**




**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి సెప్టెంబర్ 27**గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం వారిని అరెస్టు చేయించడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపడితే, వారి సమస్యలను వినాల్సిన ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపడితే, వారి సమస్యలను వినాల్సిన ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం నేరం కాదని వారు పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగులపై నిర్బంధ చర్యలను నిలిపివేయాలని, అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని ఏఐవైఎఫ్ జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించకపోతే ఉద్యోగులు భవిష్యత్తులో చేపట్టే ప్రజాస్వామ్యబద్ధమైన అన్ని కార్యక్రమాలకు ఏఐవైఎఫ్ సంఘీభావం ,మద్దతు తెలియజేస్తామని పేర్కొన్నారు.


## అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి ఎమ్మెల్యే పరామర్శ..

**ఫోన్‌పే ద్వారా ఆర్థిక సాయం.. త్వరలో నేరుగా కలుస్తానని హామీ**



**వేలేరుపాడు :సెప్టెంబర్ 27 వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** మండల పరిధిలోని ఎర్రబోరు గ్రామానికి చెందిన గట్టు రాంబాబు అనే యువకుడు గత పదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నాడు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ ఈ విషయాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు దృష్టికి తీసుకెళ్లారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు రాంబాబుకు ఫోన్ ద్వారా వీడియో కాల్ చేసి ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫోన్‌పే ద్వారా కొంత నగదును ఆర్థిక సహాయంగా అందించారు. అలాగే వేలేరుపాడు మండల పర్యటనకు వచ్చిన సమయంలో రాంబాబును స్వయంగా కలిసి పరామర్శిస్తానని హామీ ఇచ్చారు.అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న యువకుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, జనసేన నాయకులు బద్దుల శివరామ్, గడిదేశీ చంటి, కమ్మచిచ్చు కిరణ్ నాయుడు,టీడీపీ నాయకులు నంబూరి మంగయ్య, బుడిపిటి జేమ్స్,బెజవాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు




**డోన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 27** డోన్ వైయస్సార్సీపి పార్టీ ఆఫీసు నందు ఆదివారం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆయన కుమారుడు బుగ్గన అర్జున్ రెడ్డి ఇద్దరి పుట్టినరోజు వేడుకలు డోన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని పార్టీ ఆఫీసు నందు కేకు కట్ చేసి, డోన్ గవర్నమెంట్ 100 పడకల హాస్పిటల్ నందు పేషెంట్లకు పండ్లు, బెడ్లు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, వైఎస్ఆర్సీపి నాయకులు మాట్లాడుతూ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోను పట్టణానికి, నియోజకవర్గానికి ఎనలేని సేవలు చేశారు గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే నియోజకవర్గం అంతా అభివృద్ధి కనిపిస్తుంది, రైతులకు, నిరుద్యోగస్తులకు, విద్యార్థులకు, శ్రామికులకు, వ్యాపారస్తులకు, మారుమూల ప్రాంతాల గ్రామాల నుండి పట్టణము వరకు ఆయన అభివృద్ధి కనిపిస్తుంది అని తెలిపారు, మా నాయకుడు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మా యువ నాయకుడు బుగ్గన అర్జున్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి మళ్లీ అధికారంలోకి రావాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నామని తెలిపారు,

## వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు గుంటూరి పెద్దిరాజును అభినందించిన పోతుమూడి.




**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 27.** పాలకొల్లు, ఆచంట నియోజక వర్గాల వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గుంటూరి పెద్దిరాజు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్ )గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఏపీ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, వైసీపీ పోడూరు గ్రామ కమిటీ అధ్యక్షులు పాలా ఏడుకొండలు కలిసి కొమ్ముచిక్కాలలోని గుంటూరి పెద్దిరాజు నివాసానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోతుమూడి రామచంద్ర రావు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఏసి సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు ఆశీస్సులతో రాష్ట్ర స్థాయి పదవిచేపట్టిన పెద్దిరాజు పార్టీ అభివృద్ధికి మరింత కృషి చెయ్యాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉమామహేశ్వర్ నాయుడు



**కంబదూరు సెప్టెంబర్:27 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు బాబు, ఆహ్వానం మేరకు వారి కుమారుడు (బాబాజాన్, గౌసియా భాను)ల వివాహ కార్యక్రమం ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు,లు. అనంతరం నూతన వధూవరుల కుటుంబ సభ్యుల తో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, జిల్లా బూతు విభాగం కార్యదర్శి నీలీశంకరప్ప, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప మల్లికార్జున, ఆర్టిఐ కన్వీనర్ కిరణ్, మైనార్టీ కన్వీనర్ దాదు, మండల బూత్ విభాగం కన్వీనర్ మీసేవ కుమార్, ఫయాజ్, మల్లేష్, వెంకటేష్, మండల మైనార్టీ సెల్ బాబు, ఖాజా, రామస్వామి, మధు, ఫణి, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## లోలుగులో కె.సి.పి.ఆర్ గణేష్ అన్నసంతర్పణకు యువనేత వెంకట్ లోలుగు భారీ విరాళం

**- అన్నదానానికి ,పూజా కార్యక్రమాలకు రూ.44 వేల విరాళం**

**- సామాజిక, ఆధ్యాత్మిక, క్రీడా సేవల్లో ముందంజ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని లోలుగు గ్రామంలో కె.సి.పి.ఆర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న కె.సి.పి.ఆర్ గణేష్ అన్నసంతర్పణ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ, యువ నాయకుడు వెంకట్ లోలుగు భారీ విరాళం అందించారు. అన్నదాన కార్యక్రమానికి రూ.34,000, అంతకు ముందు వినాయక స్వామి పూజా కార్యక్రమాలకు రూ.10,000 కలిపి మొత్తం ?44,000 విరాళంగా అందించారు. గ్రామంలో అత్యధిక విరాళం అందించిన దాతగా నిలిచిన వెంకట్ లోలుగు తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

**క్రీడలకు ప్రోత్సాహం.. యువతకు అండగా :**

వెంకట్ లోలుగు సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా యువత, క్రీడలకు ప్రోత్సాహం అందించే దిశగా కొనసాగుతున్నాయి.ఆగస్టు 15న చుట్టుపక్కల గ్రామాలకు చెందిన క్రీడాకారులు, క్రీడల్లో ఆసక్తి ఉన్న యువత కోసం క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు.అంతేకాకుండా యువత క్రీడల వైపు మరింతగా ఆకర్షితులు కావాలనే ఉద్దేశంతో తన సొంత నిధులతో లోలుగు గ్రామంలో వాలీబాల్ కోర్టును ఏర్పాటు చేశారు.సేవా కార్యక్రమాలతో యువతకు ఆదర్శంగా.. సామాజిక, ఆధ్యాత్మిక, క్రీడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతకు అండగా నిలుస్తున్న వెంకట్ లోలుగు, మండలంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కూడా క్రియాశీలకంగా పనిచేస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కె.సి.పి.ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణేష్ అన్నసంతర్పణ కార్యక్రమానికి రూ. 44 వేల విరాళం అందించిన వెంకట్ లోలుగుకు నిర్వాహకులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులతో ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# మైనింగ్ భారీ వాహనాల రాకపోకలతో 13 గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు.. బీసీవై పార్టీని నాయకులు గంప శివకుమార్ యాదవ్..



**శంఖవరం: సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న శాంతియుత రిలే నిరాహార దీక్షలు కు సంఘీభావం తెలిపిన బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్ ఈ సందర్భంగా శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ, బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ మైనింగ్ భారీ వాహనాల రాకపోకలతో 13 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన రహదారిపై భారీ వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజలు భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందన్నారు ముఖ్యంగా విద్యార్థులు,వృద్ధులు,ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.జల్దాం నుంచి కత్తిపూడి వరకు బైపాస్ రహదారి నిర్మిస్తే మైనింగ్ భారీ వాహనాలను గ్రామాల వెలుపల నుంచి మళ్లించే అవకాశం ఉంటుందని,తద్వారా 13 గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం బైపాస్ రహదారి నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నెల 29వ తేదీలోగా బైపాస్ రహదారి నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పర్వత రామకృష్ణ ,ఎ రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, నైదనా రఘు,గొంప లోవరాజు, శివ తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో లంబోదరునికి వీడ్కోలు

**గొందిరాజుపేట, గన్నవరం, కృష్ణవరంలో**

**అంబరాన్నంటిన శోభాయాత్ర**

**గోదావరిలో శాస్త్రోక్తంగా వినాయక నిమజ్జనం**









**ఎటపాక, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ ఘనంగా ముగిశాయి. మండల పరిధిలోని గొందిరాజుపేట, గన్నవరం, కృష్ణవరం గ్రామాల్లో గత పది రోజులుగా నిత్య ధూపదీప నైవేద్యాలు, ప్రత్యేక పూజలు అందుకున్న లంబోదరుడి విగ్రహాలకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రలు కన్నులపండువగా సాగాయి. తీన్‌మార్ డప్పు చప్పుళ్ల లయబద్ధ నాదాలకు అనుగుణంగా యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు మంగళహారతులతో విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించగా, భక్తులు చేసిన “గణపతి బప్పా మోరియా” జయజయధ్వానాలతో గ్రామాలు మార్మోగాయి. యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా స్థానిక వినాయక మండపాల నిర్వాహక కమిటీలు, పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించాయి. అనంతరం గణనాథులను స్థానిక దక్షిణ గంగ గోదావరి నదిలో వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేయడంతో ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.

# ముంపు ప్రాంతాల్లో అధికారుల విస్తృత పర్యటన!..

**రెండు నెలల పాపకు సకాలంలో అత్యవసర వైద్యంకోసం**

**-- బోటు ద్వారా తరలింపు!..**

**ఐ. టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్!..**





**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరదల నేపథ్యంలోవి. ఆర్. పురం, మండలంలోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు.ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్, ఆదివారం, చింతరేగుపల్లి నుంచి కన్నాయిగూడెం, వరకు పర్యటించి వరదపరిస్థితులను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎం.పీ.డీ.ఓ, ఇమ్మానియల్, తహశీల్దార్ సరస్వతి, డీ.పీ.ఓ, సచివాలయ సిబ్బంది, ఎన్.డీ.ఆర్. ఎఫ్, ఇతర ఆపద సమయ సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారి సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే స్పందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కన్నాయిగూడెం, చింతరేగుపల్లి, రామవరం, శ్రీరామగిరి తదితర గ్రామాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో డీ.టీ ఆంజనేయులు, తదితర అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

**రెండునెలలపాపకు సకాలంలో వైద్య సేవలు అందించేలా సహాయం!..**

వరద పరిస్థితుల్లో అధికారుల అప్రమత్తతకు నిదర్శనంగా రామవరంపాడు,వద్ద రెండు బోట్లను అందుబాటులో ఉంచారు. అదే సమయంలో చొక్కనపల్లి గ్రామానికి చెందిన కారం కవిత,రెండు నెలలపాప తీవ్ర శ్వాసకోశ సమస్యతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వి.ఆర్.ఓ, హైమావతి,ఆశా కార్యకర్తలు వెంటనే స్పందించి పాపను అత్యవసర బోటు ద్వారా ముంపుప్రాంతం దాటించి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమికవైద్యం అనంతరం వైద్యులసూచన మేరకు మెరుగైన వైద్యం కోసం పాపను భద్రాచలానికి తరలించారు. వరద పరిస్థితుల్లో అత్యవసర వైద్య సేవలు అవసరమైన సమయంలో అధికారులు, సిబ్బంది వేగంగా స్పందించిచిన్నారిని ఆసుపత్రికి తరలించడంపట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనేసంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు సూచించారు.

# రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం కూటమి ప్రభుత్వం.

**మంత్రి నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 27.** రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఆదివారం ఒక కోటి 98 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలను ప్రారంభోత్సవాలను మంత్రి నిమ్మల రామానాయుడు. చేశారు.రైతులకు అవసరమైన పనులకు ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. వైసిపి గత ఐదేళ్ల పాలనలో రైతులవైపు వ్యవసాయం వైపు కన్నెత్తి చూడలేదని. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అవసరమైన పుంత రోడ్డులకు, తట్ట కంకర వేయలేదని అన్నారు.అప్పుడు రైతులు తమ ధాన్యమును తమకు నచ్చిన రైస్ మిల్లుకు అమ్ముకునే స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. ధాన్యమును అమ్ముకోవాలంటే రైస్ మిల్లులు వద్ద వారం, పది రోజులు రాత్రింబవళ్లు పడిగాపులు పడాల్సి వచ్చేదని కూటమి ప్రభుత్వంలో రైతులు ధాన్యమును, నచ్చిన రైస్ మిల్లు కు అమ్ముకునేలా స్వేచ్ఛను కలిగించామని తెలిపారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా ధాన్యం డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు.సూపర్ ఎల్ నో ఉన్న పరిస్థితుల్లోను ఉభయగోదావరి జిల్లాలో రైతులకు ఇబ్బందులు లేకుండా పది లక్షల నలభై వేల ఎకరాలకు సాగునీరు అందించామని మంత్రి నిమ్మల తెలిపారు. వైసిపి ఎవరైనా చనిపోతే శవ రాజకీయాలు చేసే స్థాయికి దిగజారిందన్నారు. ప్రజలు వైసీపీ చేస్తున్న అరాచకాలను గమనిస్తున్నారన్నారు రైతులకు, ప్రజలకు మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల కోరారు.

## రాష్ట్రస్థాయిచెస్ పోటీలో అబ్దుల్ కలాం, స్కూల్ విద్యార్థి ప్రతిభ!.




కరెస్పాండెంట్ ఎం.డి సాదత్!..

ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి!..

**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** అబ్దుల్ కలాం స్కూల్ లో1 ఫస్టు క్లాస్,(ఒకటవ తరగతి) చదువుతున్న వల్ల బాటి కౌశిక్ కుమార్,( 6 సంవత్సరాలు)కృష్ణా జిల్లా విజయవాడ, కానూరులోని, ఒకస్కూల్,లో ఆదివారం, నిర్వహించిన 10వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ పోటీలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి,6 వ,రాంక్ సాధించాడు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం, స్కూల్, కరెస్పాండెంట్ ఎం.డి.సాదత్, స్కూల్ ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మీ, మాట్లాడుతూ, గత నెలలో విజయవాడ, గుణదలలో జరిగిన7వ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీల్లో 7వ స్థానంపొంది ఈనెల జరిగిన 10 వ రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీలో 6వ,స్థానం పొంది దినదినాభివృద్ధిగారాణిస్తున్న కౌశిక్,కు అభినందనలు తెలియ జేశారు. ఇంకాఎన్నో పథకాలు అందుకోవాలని,విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమ శిక్షణకు, అబ్దుల్ కలాం, స్కూల్ ప్రత్యేకత ఉందని ,తెలిపారు. కౌశిక్ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియ చేసారు. ఇలా ఇంకా ఎన్నో అబ్దుల్ కలాం,విద్యార్థులు అద్భుతాలు సృష్టించాలని సూచించారు

## ప్రాణదాత సేవా సమితి సభ్యులకు ఘణ సన్మానం



**గుంతకల్లు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ప్రాణదాత సేవా సమితి ఐదేళ్లు పూర్తి అయిన సందర్భంగా సమితి సభ్యులకు ఆదివారం శాలవా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాణదాత సేవా సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులు కార్యదర్శు లు. సహాయ కార్యదర్శిలు. కమిటీ సభ్యులు. తిప్పన్న, హనుమంతు. రాము. హస్సన్. బర్మశాల రఘు. శివశంకర్. ఆది. రాజు. గఫూర్. సంధ్య. వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్న సదుద్దేశంతో ప్రాణదాత సేవా సమితి ని స్థాపించడం జరిగిందన్నారు. ఏ సందర్భంలోనైనా తమ పిలుపుని గౌరవించి రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్న సమితి సభ్యులను గౌరవించడం గౌరవంగా భావిస్తున్నామ న్నారు. రక్తం అవసరమై ఆపదలో ఉన్న వారికి ప్రాణదాత సేవా సమితి ద్వారా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు, మానవ తావాదుల సహకారంతో మున్ముందు సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని వారు పేర్కొన్నారు.

## పాలుట్ల రంగస్వామిని దర్శించుకున్న మహేశ్వర్ రెడ్డి



**బేతంచెర్ల: సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)**బేతంచెర్ల మండల పరిధిలోని గూటుపల్లె కొండల్లో వెలసిన ప్రసిద్ధ పాలుట్ల రంగస్వామి ఆలయాన్ని కోడుమూరు మండలంలోని హరిహర క్షేత్రం ధర్మకర్త మహేశ్వర్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయానికి చేరుకున్న మహేశ్వర్ రెడ్డికి అర్చకులు విష్ణువర్ధన్ ఆచార్యులు, ఆలయ సిబ్బంది రమణ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత పాలుట్ల రంగస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహేశ్వర్ రెడ్డి ఆలయ విశేషాలను అర్చకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు ఆలయ ప్రాశస్త్యం, స్వామివారి విశిష్టత గురించి వివరించారు. అనంతరం ఆలయ అర్చకులు మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పాలుట్ల రంగస్వామి ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నట్లు తెలిపారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు కి చెందిన జువ్వ ల ధర్మేంద్ర (42) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... గొల్లప్రోలు గ్రామానికి చెందిన జువ్వల గౌరీ దేవి కుమారుడైన ధర్మేంద్ర ఈ నెల 26వ తేదీ (శనివారం) ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా అతను తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు.దీనితో ధర్మేంద్ర తల్లి గౌరీ దేవి ఆదివారం గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్. రామకృష్ణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ధర్మేంద్ర గురించిన సమాచారం తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ఎన్. రామకృష్ణ తెలిపారు.

# పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

: సీపీఎం పోలవరం జిల్లా కమిటీ పిలుపు

అక్టోబర్ 1 నుండి 5 వరకు పోలవరం నిర్వాసితుల పునరావాసం నుండి పోడు భూములవారకు మన్యం హక్కుల సాధన కై మోటార్ సైకిల్ యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు అక్టోబర్ 5 న చింతూరు లో మహా ప్రదర్శన -ధర్నా







**కూనవరం, సెప్టెంబర్, 27:** ప్రజా జ్యోతి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం, నష్టపరిహారం మరియు గిరిజనుల పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం, మన్యం హక్కుల సాధనకై సీపీఎం పోలవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుండి 5 వరకు నిర్వహించనున్న "మోటార్ సైకిల్ యాత్ర" మరియు అక్టోబర్ 5న చింతూరు ఐటీడీఏ వద్ద జరగబోయే "మహా ప్రదర్శన – ధర్నా" కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం సీపీఎం నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన్న, కిరణ్ మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఏజెన్సీ ప్రాంతంలోని వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం, ఎటపాక మండలాల ప్రజల జీవితాలు తీవ్ర అంధకారంలోకి నెట్టబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ శ్రేయస్సు కోసం, ప్రాజెక్టు నిర్మాణం కోసం జన్మభూమిని, జీవనాధారమైన భూములను, సంస్కృతిని త్యాగం చేసిన నిర్వాసితులను ప్రభుత్వం దగా చేస్తోందని మండిపడ్డారు. వరదలు వచ్చిన ప్రతిసారీ ఇళ్లు వాకిళ్లు కోల్పోయి, పునరావాస కేంద్రాల్లో కనీస వసతులు లేక రోగాల బారిన పడుతున్నా పాలకులలో చలనం లేదని విమర్శించారు.

**ముఖ్య డిమాండ్లు:**

**2013 భూసేకరణ చట్టం ప్రకారం పూర్తి పరిహారం:** ప్రతి నిర్వాసిత కుటుంబానికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడంతో పాటు, రూ. 10 లక్షల ఆర్ అ ఆర్ ప్యాకేజీ తక్షణమే అమలు చేయాలి.

**ఒకేసారి పరిహారం:** 41.15 మరియు 45.75 మీటర్ల కాంటూర్ విడతల వారీగా కాకుండా, నాలుగు మండలాల్లోని (వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం, ఎటపాక) ముంపు గ్రామాలన్నింటికీ ఒకేసారి పూర్తిస్థాయి పరిహారం, ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి.

**18 ఏళ్లు నిండిన యువతకు ప్రత్యేక ప్యాకేజీ:** 2006 కటాఫ్ నిబంధనతో సంబంధం లేకుండా గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేక కుటుంబంగా గుర్తించి పరిహారం అందించాలి.

**సమగ్ర మౌలిక వసతులు:** పునరావాస కాలనీలలో మంచి నీరు, విద్యుత్, డ్రైనేజీ, రహదారులు, పాఠశాలలు, వైద్య కేంద్రాలు వంటి సౌకర్యాలు పూర్తయిన తర్వాతే గ్రామాల ఖాళీ ప్రక్రియ చేపట్టాలి.

**1/70 చట్టం 5వ షెడ్యూల్ రక్షణ:** గిరిజన హక్కులను కాపాడుతూ, సాగుచేస్తున్న పోడు భూములకు వెంటనే హక్కు పత్రాలు (పట్టాలు) మంజూరు చేయాలి.

**మెరుగైన వైద్య మరియు మౌలిక వసతులు:** చింతూరు కేంద్రంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలి, జీవో నెం. 3 ని పునరుద్ధరించాలి, చదువుకున్న యువత కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

**యాత్ర వివరాలు:**

ఈ మోటార్ సైకిల్ యాత్ర అక్టోబర్ 1, ఉదయం 10 గంటలకు ఎటపాక మండలం కన్నాయిగూడెం వద్ద ప్రారంభమై ఎటపాక, చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం మండలాల మీదుగా సాగుతుంది. అనంతరం అక్టోబర్ 5, ఉదయం 11 గంటలకు చింతూరు ఐ టి డి ఏ కార్యాలయం వద్ద "మహా ప్రదర్శన మరియు ధర్నా" నిర్వహించబడుతుంది. ఈ పోరాటం కేవలం నిర్వాసితులది మాత్రమే కాదని, మన్యం ప్రజల ఆత్మగౌరవ పోరాటమని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. కావున విలీన మండలాల ప్రజలు, గిరిజన–గిరిజనేతర సోదరులు, చదువుకున్న యువకులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు ఈ మోటార్ సైకిల్ యాత్రలోనూ మరియు అక్టోబర్ 5న జరిగే చింతూరు ఐ టి డి ఏ ధర్నాలోనూ వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుసభ్యులు సున్నం. రాజులు, లోతా. రామారావు, పల్లపు. వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు మేకల. నాగేశ్వరావు, పాయం. సీతారామయ్య,బాబు బొర్రయ్య,ఐ. వి, పులి.సంతోష్, మడకం. నాగమణి, చిన్నబాబు, సీసం. సురేష్,ప్రదీప్, రాజ్ కుమార్, సవలం. రాము, తల్లూరి.శ్రీను, పంకు. సత్తిబాబుతదితరులు పాల్గొన్నారు....

# స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ కేంద్ర కమిటీకి పెండెం దొరబాబు





మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పిఠాపురం జనసేన పార్టీ నాయకులు

**పిఠాపురం(ప్రజా జ్యోతి)** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయానికి కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ కేంద్ర కమిటీ (5 మెన్ కమిటీ)లికి ఎన్నికైన పిఠాపురం మాజీ శాసనసభ్యులు, జనసేన పార్టీ నాయకులు పెండెం దొరబాబు జనసేన పార్టీ నాయకులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షిస్తూ పెండెం దొరబాబు కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్ , ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ ఆదివిష్ణు నానిబాబు , పిఠాపురం మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ వెన్న జగదీష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు తోలేటి శిరీష, గంజి గోవిందరాజు మండల వైస్ ఇంచార్జ్ నిమ్మన దుర్గాబాబు మరియు జనసేన పార్టీ నాయకులు అడపా శివరామకృష్ణ, దేశిరెడ్డి సతీష్, మొయిల్ల విజయ్, బుర్రి విజయ్, కారపురెడ్డి వెంకటేష్, మాదేపల్లి దుర్గాప్రసాద్, సందాల జాన్, విసాకు, దొరబాబు, ఖండవల్లి వెంకటరమణ, కోటిపల్లి కాశి విశ్వనాథ్, కుక్కల శ్రీనివాస్, కోలా శ్రీనివాస్, బస్వ గోపి, ఆకుల దుర్గ భవాని, పాలూరి మణికంఠ, ప్రగాఢ సాయి తదితర నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# పితృదేవతల పేరిట పవన్ కళ్యాణ్ మహత్తర అన్నదాన సంకల్పం

చేబ్రోలు కోట సత్తెమ్మ తల్లి ఆలయంలో భక్తులకు భోజనాలు వడ్డించిన పైవిమెన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** పితృదేవతలకు కృతజ్ఞతలు సమర్పిస్తూ, ఆధ్యాత్మిక సేవాభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో చేపట్టిన అన్నదాన కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. పితృపక్షాల పవిత్ర సమయంలో పిఠాపురం నియోజకవర్గంలోని 13 దేవాలయాల్లో 14 రోజులపాటు ప్రతిరోజూ భక్తులకు భోజనాలు ఏర్పాటు చేయాలన్న పవన్ కళ్యాణ్ సంకల్పం మేరకు ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా చేబ్రోలు గ్రామంలోని శ్రీ కోట సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన పార్టీ ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ ఆలయాన్ని సందర్శించి, భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందించి, అన్నదాన సేవలో భాగస్వాములయ్యారు.మనకు జన్మనిచ్చిన పితృదేవతలను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలియ జేయడం మన సనాతన సంప్రదాయంలో విశిష్టమైన ఆచార మని ఓదూరి కిషోర్ పేర్కొన్నారు. పితృపక్షాల సందర్భంగా పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో 13 ఆలయాల్లో 14 రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు భోజన సదుపాయం కల్పించడం ద్వారా ఆధ్యాత్మిక సేవతో పాటు అన్నదాన ప్రాముఖ్యతను చాటిచెప్పే అవకాశం కలుగుతుంద న్నారు.పిఠాపురం పాదగయ పుణ్యక్షేత్రం నుంచి ప్రారంభమైన ఈ అన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీపాదవల్లభ మహా సంస్థానం, కోట సత్తెమ్మ తల్లి ఆలయం, జై గణేష్ దేవస్థానం (కన్యకా పరమేశ్వరి సత్రం) తదితర ఆలయాల్లో భక్తులకు భోజనాలు ఏర్పాటు చేయనున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 13 దేవాలయాల్లో 14 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. పితృదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఓదూరి కిషోర్ ఆకాంక్షించారు.



# ఆశా కార్యకర్తల నియామకాల్లో ఆదివాసులకే అవకాశం కల్పించాలి

## ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం స్థానిక ఆదివాసీ మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి
## ఆదివాసేతరులకు అవకాశం కల్పిస్తే తీవ్ర అన్యాయం
## ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను

**ఎటపాక, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతమైన పోలవరం జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టుల నియామకాల్లో స్థానిక ఆదివాసీ మహిళలకే ప్రాధాన్యత కల్పించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం ఎటపాక మండల కేంద్రం నుంచి ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను చేరువ చేయడంలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులకు ఆదివాసేతరులు కూడా దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఆదివాసీ మహిళలకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలను పరిరక్షించేలా నియామక ప్రక్రియను నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలి షెడ్యూల్డ్ ప్రాంతాల్లో వైద్య, ఆరోగ్యశాఖకు సంబంధించిన నిర్దిష్ట పోస్టులను స్థానిక షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులతో భర్తీ చేయాలని 1988 ఏప్రిల్ 16న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 68లో పేర్కొన్నట్లు తెలిపారు. రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్‌లోని నిబంధనల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఆశా కార్యకర్తల నియామకాల విషయంలో కూడా వర్తించే ప్రభుత్వ నిబంధనలు, నియామక మార్గదర్శకాలను స్పష్టంగా పరిశీలించి స్థానిక ఆదివాసీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కుంజా శ్రీను కోరారు. జిల్లా వ్యాప్తంగా గుర్తేడు, పెద్దగడ్డ, వన్ నరసాపురం, జడ్డంగి, రాజవొమ్మంగి, మారేడుమిల్లి, బోదులూరు, ఇందుకూరుపేట, ఎల్లవరం, నెల్లిపాక, తులసిపాక, ఏడుగురాళ్లపల్లి తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆదివాసీ గ్రామాల్లో ఆశా కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆదివాసీ గ్రామాల భౌగోళిక పరిస్థితులు, ప్రజల జీవన విధానం, స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న స్థానిక ఆదివాసీ మహిళలు ఆశా కార్యకర్తలుగా పనిచేస్తే ప్రజలకు వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల దరఖాస్తు చేసుకున్న స్థానిక ఆదివాసీ మహిళలకు నిబంధనల ప్రకారం ప్రాధాన్యత కల్పించి నియామకాలను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని కుంజా శ్రీను డిమాండ్ చేశారు. స్థానిక ఆదివాసీ అభ్యర్థులకు అన్యాయం జరిగితే ఏజెన్సీ వ్యాప్తంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# ప్రజాసేవకు కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రతీక







**25వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**కంట్రోల్ రూమ్ వద్ద విగ్రహానికి పూలమాల.. కిసాన్ ఘాట్‌లో సమాధి వద్ద నివాళులర్పించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**

**కర్నూలు జిల్లా: బ్యూరో వి.మద్దిలేటిస్వామి సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత, రైతు బాంధవుడు కోట్ల విజయభాస్కర్ రెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా కర్నూలు నగరంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి సేవలను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు స్మరించుకున్నారు. కర్నూలు పట్టణంలోని కంట్రోల్ రూమ్ సమీపంలో ఉన్న కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కిసాన్ ఘాట్‌లో ఉన్న కోట్ల విజయభాస్కర్ రెడ్డి సమాధిని సందర్శించి పూలమాలలు సమర్పించారు. ఆయన జీవితాన్ని, ప్రజలకు చేసిన సేవలను స్మరించుకుంటూ కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, కోట్ల విజయభాస్కర్ రెడ్డి రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచారని అన్నారు. సాధారణ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఆయన రాజకీయ జీవితాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా రాష్ట్రానికి, దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రైతులు, పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కోట్ల విజయభాస్కర్ రెడ్డి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా కోట్ల విజయభాస్కర్ రెడ్డికి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజలతో మమేకమై పనిచేయడం, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం, రాజకీయాల్లో విలువలను కాపాడుకోవడం వంటి అంశాల్లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి చూపిన మార్గం తమకు స్ఫూర్తిదాయకమని కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల అభ్యున్నతికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కోట్ల కుటుంబానికి ప్రజలతో ఉన్న అనుబంధం ఎన్నో దశాబ్దాలుగా కొనసాగుతోందని, ప్రజల ఆదరణ, విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం, సమాధి వద్దకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన ప్రజాసేవను, రాజకీయ జీవితాన్ని గుర్తు చేసుకుంటూ పలువురు నాయకులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమం సందర్భంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి అమర్ రహే అంటూ అభిమానులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ,శ్రీ మద్దిలేటిస్వామి ఆలయ ఛైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు.

# బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం

**బేతంచెర్ల:సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆయన తనయుడు యువ నాయకుడు బుగ్గన అర్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం బేతంచెర్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు యువ నాయకుడు బుగ్గన అర్జున్‌రెడ్డికి మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పూలగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి డోన్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఆయన రాజకీయ ప్రస్థానం కొనసాగిందన్నారు. తండ్రీకొడుకులిద్దరూ ఒకే రోజు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులతో వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, బుగ్గన



చంద్రారెడ్డి, బాబు రెడ్డి, మూర్తుజావలి, ఖాజా, జిల్లా అధికార ప్రతినిధి మురళీకృష్ణ, తిరుమలేశ్వర్‌రెడ్డి, పిట్టల జాకీర్, నాగ వెంకటేశ్వర్లు, మధు, రంగస్వామి, రామచంద్రారెడ్డి, శ్రీరాములు వెంకటేశ్వర్లు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9 రోజులుగా తాగునీటికి గజ్జహళ్లి ప్రజల అవస్థలు!




**హోళగుంద, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్ –** గజ్జెహళ్లి గ్రామంలో గత 9 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు, చిన్నారులు నానా అవస్థలు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి తాగునీటి సరఫరా నిర్వహణలో పనిచేస్తున్న లైన్‌మెన్‌కు గత ఆరు నెలలుగా జీతాలు అందకపోవడం కూడా సమస్యకు ప్రధాన కారణంగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు.వాటర్‌మ్యాన్ తప్పు లేదని, జీతాల సమస్య కారణంగానే ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పెండింగ్ జీతాల సమస్యను పరిష్కరించడంతో పాటు గ్రామంలో తక్షణమే నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు. తాగునీరు ప్రజల ప్రాథమిక అవసరమని,తొమ్మిది రోజులుగా నీటి కోసం ఎదురుచూస్తున్న పరిస్థితికి వెంటనే పరిష్కారం చూపాలని గజ్జహళ్లి గ్రామస్థులు సామాజిక మాధ్యమాల ద్వారా డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో సక్రమంగా తాగునీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## క్రీడా ప్రతిభకు ఘన గౌరవం.. పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌కు సత్కారం

**బండారు వారి సేవా పురస్కారం అందుకున్న డి.వి. శంకరరావు**



**ఎటపాక, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భద్రాచలంలో నిర్వహించిన 'శ్రీ హితకరవిష్ణు వాసవీ ప్రాంతీయ సదస్సు' వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన 'బండారు వారి సేవా పురస్కారాలు--2026' ప్రదానోత్సవంలో భద్రాచలానికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ డి.వి. శంకరరావుకు ఘన సన్మానం లభించింది. క్రీడారంగంలో విశేష ప్రతిభను కనబరుస్తూ అంతర్జాతీయ స్థాయిలో రాణించి, ప్రాంత ఖ్యాతిని దశదిశలా చాటుతున్న శంకరరావును రీజియన్ ఛైర్మన్ బండారు కృష్ణయ్య ఘనంగా సత్కరించారు. దుశ్శాలువాతో సత్కరించి, ప్రత్యేక జ్ఞాపిక (మెమెంటో), ఫ్లవర్ పాట్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండారు కృష్ణయ్య మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న డి.వి. శంకరరావు వంటి ప్రతిభావంతులను గుర్తించి గౌరవించడం గర్వకారణమన్నారు. క్రీడలతో పాటు సమాజంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడమే వాసవి క్లబ్స్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించవచ్చన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ చాటిన శంకరరావుకు ఈ పురస్కారం అందించడం ద్వారా క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్యాపిలి మండలంలో జలదుర్గం గ్రామం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అర్జున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ప్రజాజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 27** జలదుర్గం గ్రామంలో మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, అలాగే బుగ్గన అర్జున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, బోరెడ్డి రామ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జమాల్ బాషా, సర్పంచ్ దస్తగిరి, మైనార్టీ ప్రెసిడెంట్ జమాల్ సాహెబ్, డీలర్లు ప్రభాకర్, బషీర్, గవ్వల నాగరాజు, మజ్జిగ రాజు, మాజీ వార్డు మెంబర్ ఓం శాంతి చంద్ర, శివ నాగిరెడ్డి, వాలంటీర్లు కమలాకర్, లక్ష్మన్న, వెంకటేష్, లాయర్ నడుపుకులాయి, సొంటి కృష్ణమూర్తి, హుస్సేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ



**ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 27** ప్యాపిలి పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు ఎస్సై నాగార్జున ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో జీవించాలని ఎస్సై సూచించారు. నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారికి సూచించారు.

# అత్యంత వైభవంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సాంస్కృతిక ఉత్సవం




**ఖమ్మం :** శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా జరిగిన విద్యర్థులు కార్యక్రమం శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఆడిటోరియం లో వేడుకగా ప్రారంభమైంది. ముఖ్య అతిధిగా విచ్చేసిన విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ విశిష్ట అతిధిగా శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి మల్లెంపాటి శ్రీవిద్య ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు మనోవిశ్లేషకులు అయిన శ్రీధర్ వీరమల్ల మరో అతిథి చావా సత్యనారయణ ప్రసాద్ మరియు యస్.సి.ఐ.టి. ఎగ్జిక్యూటివ్ డీన్ డాక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మట్లాడుతూ కెవలం 135 మంది విద్యార్థులతో ఒకేఒక్క క్యాంపస్లో ప్రారంభమైన శ్రీ చైతన్య జూనియర్ కళశాల నేడు శాఖోపశాఖలుగా విస్తరించిందన్నారు. పోటీ పరీక్షలలో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించి విద్యార్థులలో మానసిక ఉత్సాహంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుటకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్య నభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు రాష్ట్ర, దేశ, విదేశాలలో వివిధ స్థాయిలలో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు. ఈ నందర్భంగా ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, మనోవిశ్లేషకులు అయిన శ్రీధర్ వీరమల్ల మాట్లడుతూ ఎవరికి వారే ఒక విలక్షణమైన వ్యక్తి అని, ఇతరుల కంటే తాము ఏ విషయములోను ఏ మాత్రం తీసిపోమని భావిస్తూ తమను ఇతరులతో పోల్చుకోకపోవడం వల్ల తమపై తమకు నమ్మకాన్ని కల్పించుకోవచ్చు అని సూచించారు విద్యార్థులు తమ పట్ల తమ తల్లితండ్రులకు ఉన్న ఆశలను ఆశయాలను మరియు వాటిని సాధించినప్పుడు వారికి కలిగే ఆనందాన్ని నిరంతరం దృష్టిలో ఉంచుకుంటే లక్ష్యాలను సులభంగా చేదించగలరని అన్నారు. అదే సమయంలో తమ పిల్లల శక్తి సామర్థ్యాలకు అతీతమైన లక్ష్యాలను వారిపై రుద్దకూడదన్నారు ఎటువంటి పరీక్షలలోనైన విజయాలను సాధించాలంటే చదవడం, మననం చేసుకోవడం, విశ్లేషించుకోవడం మరియు వ్రాయడం లాంటివి నిరంతర సాధనగా చేయాలని చెప్పారు. క్రమశిక్షణ మరియు ప్రణాళిక బద్ధమైన దినచర్య ద్వారా ఎటువంటి పనినైన సులభంగా విజయ వంతంగా పూర్తిచేయవచ్చన్నారు ఈ కార్యక్రమానికి చావా సత్యనారయణ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ శ్రీమతి డా. బి. సాయిగీతిక డాక్టర్ రావుతేజ్ డి.జి.యం. చేతన్ మాధుర్ మరియు ఏ.జి.యంలు సి.హెచ్. బ్రహ్మం జి. గోపాలక్రిష్ణ జి. ప్రకాష్ డీన్స్ వంశీ డి. శ్రీనివాస్ రావు శ్రీ కృష్ణ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు సభానంతరం విద్యార్థినిలు తమ నృత్యాలు, పాటలతో అతిధులను అలరించారు

# 46వ డివిజన్‌లో చెక్కుల పంపిణీ




**పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో లబ్ధిదారులకు రూ.79 వేల ఆర్థిక సహాయం**

**ఖమ్మం :** ఖమ్మం పేద, మధ్యతరగతి ప్రజలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తుందని, ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ అన్నారు గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం, మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ స్వయంగా దరఖాస్తులు చేయించి మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 46వ డివిజన్‌లోని లబ్ధిదారులకు వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు

**ఇద్దరు లబ్ధిదారులకు రూ.79 వేల చెక్కులు**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ లతో కలిసి మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారులబ్ధిదారులైన కేసోజు జితేందర్ కు రూ.60,000 మార్కపుడి సుజాత కు రూ.19,000/ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

**అనారోగ్యంతో చికిత్స పొందిన వారికి ఆర్థిక చేయూత**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందుతోందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఈ సహాయం ఒక భరోసాగా నిలుస్తుందని అన్నారు.

**46వ డివిజన్ ప్రజలకు నిరంతర సహకారం**

46వ డివిజన్ పరిధిలో అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా స్వయంగా దరఖాస్తులు చేయించి, వాటి మంజూరుకు కృషి చేస్తున్నామని తెలిపారు ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

**ఖమ్మం నగరంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ఖమ్మం నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులు తొగరు భాస్కర్, కాటం కొమురయ్య, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, గోనెల రవిశంకర్, కాటం యాదయ్య, ఎమ్మే రామకృష్ణ, గోనెల లక్ష్మణ్, చల్లా రమేష్, వట్టికూటి వీర ప్రసాద్, తుపాకుల మధు, వెలిశాల వెంకటేశ్వర్లు (చెంచు), కేసోజు వీరాచారి, ఎరకనబోయిన వెంకటేశ్వర్లు, మహమ్మద్ మస్తాన్, బైరోజు సంతోష్, కర్రె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ చర్యలు దుర్మార్గం.

**ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కేంద్రం.**

**స్వతంత్ర వ్యవస్థల పరిరక్షణకు ఉద్యమిస్తాం.**

**రాజ్యాంగ విధ్వంసంపై దశలవారి ఆందోళనలకు పూనుకుంటాం.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం** పాల్వంచ : కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగ విరుద్ధమైన, ఏకపక్ష పోకడలతో భారత ఎన్నికల వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పాల్వంచ పార్టీ కార్యాలయం సీఆర్ భవన్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధాన ఎన్నికల అధికారితో కుమ్మక్కై ప్రజాస్వామ్య వ్యవస్థల స్వయంప్రతిపత్తిని కాలరాస్తోందని మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘంలో తోటి కమిషనర్ల అభ్యంతరాలను సైతం లెక్కచేయకుండా జ్ఞానేష్ కుమార్ ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడటం బహిర్గతమైందని, ఈ ఉదంతం దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థలను కేంద్రం తమ చెప్పుచేతల్లో పెట్టుకుని ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకతను దెబ్బతీసే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పాలకుల అప్రజాస్వామిక, నిరంకుశ పోకడలను ఎండగడుతూ ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రజా ఆందోళనలకు పూనుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సర్ రెడ్డి పుల్లారెడ్డి సలిగంటి శ్రీనివాస్ నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడ్ గణేష్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి వీరస్వామి, భూక్యా దసురు, ఉప్పుశెట్టి రాహుల్, మండల పట్టణ కార్యదర్శులు డి సుధాకర్, కుమారి హనుమంతరావు, బాస శీను, బొప్పిశెట్టి సత్యనారాయణ ఉడత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్‌కు సబ్సిడీపై శనగ విత్తనాలు



**బేతంచెర్ల: సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలానికి రబీ సీజన్‌కు 300 క్వింటాళ్ల శనగ విత్తనాలు సబ్సిడీపై కేటాయించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్వింటాల్ శనగ విత్తనాల ధర 9,000 కాగా, 35 శాతం సబ్సిడీ కింద 3,150 ప్రభుత్వం భరిస్తుందని, రైతు వాటాగా క్వింటాల్‌కు 5,850 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు రబీ సీజన్‌లో శనగ సాగు చేయనున్న రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో సీడ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్యాపిలిలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి వర్ధంతి.. టీడీపీ నేతల ఘన నివాళి



**ప్యాపిలి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి న్యూస్)**ప్యాపిలి పట్టణ బస్టాండ్ ఎదురుగా ఉన్న మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, గౌరవనీయులు శ్రీ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి గారి విగ్రహం వద్ద ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్యాపిలి మండల, గ్రామ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.రాష్ట్ర అభివృద్ధికి, రైతు సంక్షేమానికి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి గారు చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**హొళగుంద మండలంలో 39 పాఠశాలల్లో 29న ఎన్నికలు**

**మండల విద్యాశాఖ అధికారులు సుధారాణి, కబీర్‌సాబ్**




**హొళగుంద, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారులు సుధారాణి, కబీర్‌సాబ్ తెలిపారు. ఈ నెల 29న మండలంలోని 27 ప్రాథమిక పాఠశాలలు,11 ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీలో ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే ఈ నెల 18న తల్లిదండ్రుల పేర్లతో కూడిన ఓటర్ల జాబితాను ప్రచురించామని, 25న అభ్యంతరాలను స్వీకరించి, అర్హత కలిగిన తల్లిదండ్రులతో తుది ఓటర్ల జాబితాను ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎస్ఎంసీ సభ్యుల ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. ప్రతి తరగతికి తల్లిదండ్రుల ప్రాతినిధ్యం ఉండేలా సభ్యులను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు చైర్మన్, వైస్‌చైర్మన్, సభ్యుల ఎన్నిక నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్‌చైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం తొలి ఎస్ఎంసీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించాలని మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను విద్యాశాఖ అధికారులు కోరారు.

## సెయింట్ జోసెఫ్ కో కేథడ్రాల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



**ఖమ్మం :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గలగుట్టలబజార్ అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మం చర్చి సెయింట్ జోసెఫ్ కో కేథడ్రాల్ గుట్టల బజారు నందు మొక్కలుబహుకరించిన సంగస్తులు కు మరియు వారితోపాటు మొక్కలు నాటిన రెవరెండ్ ఫాదర్ తలపనేని అంతోని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి మానవాళి మనుగడకు దోహదపడాలని ఫాదర్ అన్నారు ఈ కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ సుందరి సిస్టర్స్ ఎం ప్రసాద్ కమిటీ సభ్యులు పెద్దలు స్త్రీలు పురుషులు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సచివాలయ ఉద్యోగుల పై నిర్బంధాలు, లాఠీచార్జి ప్రజాస్వామ్యానికి విరుద్ధం

## మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి

## సచివాలయ ఉద్యోగుల ఆందోళనకు వైసీపీ సంపూర్ణ మద్దతు



**గుంతకల్లు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం విజయవాడ ధర్నా చౌక్ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించేందు కు వెళ్తుండగా ప్రభుత్వం పోలీసుల ద్వారా ఎక్కడిక క్కడ వారిని నిర్బంధించడం సరికాదని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. వెంకటరామిరెడ్డి అన్నారు. విజయవాడలో ఆందోళన కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులను పోలీసులు అడ్డుకోవడంతో పాటు, మహిళా ఉద్యోగుల పై కూడా లాఠీచార్జి చేయడం బాధాకరమన్నా రు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే హక్కు ఉద్యోగులకు ఉందని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే విని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధం గా తమ హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యోగులపై పోలీసు చర్యలకు పాల్పడ టం సరైన విధానం కాదన్నా రు. సచివాలయ సిబ్బందికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సంపూర్ణ మద్దతు గా నిలుస్తుందని స్పష్టం చేశారు. సచివాలయ వ్యవస్థకు వైఎస్ జగన్ శ్రీకారం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని వై. వెంకటరామిరెడ్డి తెలిపారు. దాదాపు 1.40 లక్షల ఉద్యోగాలను ఒకేసారి భర్తీ చేసి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడానికి సచివా లయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. సచివాలయ ఉద్యోగుల సర్వీస్‌కు సంబంధిం చిన అంశాల్లో చర్యలు తీసు కోవడంతో పాటు, వారి వేతనా లను కూడా పెంచిన ఘనత అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే నని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఎవరూ అధైర్యపడ వద్దని, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా, ప్రజా స్వా మ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగించాలని వై. వెంకటరామిరెడ్డి సూచించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సచివాలయ సిబ్బంది చేపట్టే న్యాయ మైన కార్యక్రమాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రాగులపాడు ఉపకాల్వలకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ఆర్థిక శాఖ మంత్రికి సిపిఐ నాయకులు వినతి



**గుంతకల్లు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** హంద్రీనీవా మెయిన్ కెనాల్ నుండి రాగులపాడు దగ్గర నుండి ఉపకాలవ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభిం చాలని ఆదివారం అనంతపురంలో ని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను తన క్యాంప్ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ రాగులపాడు నుండి ఉపకాలవ నిర్మాణం చేసి వజ్రకరూర్, గుంతకల్లు, పామిడి మండలాల్లోని వ్యవసాయ భూములకు, చెరువులకు చెక్ డ్యాముల కు, కృష్ణా జలాలు అందిస్తా మని 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పామిడి బహిరంగ సభలో హామీ ఇచ్చారని, మరలా 2024 అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఈ ఉపకాలవ కు గతంలో పరిపాలన అనుమతులు మా ప్రభుత్వం ఇచ్చిందని, దీనికి అవసరమైన నిధులు కూడా మంజూరు చేసి కాలువను నిర్మాణం చేసి మూడు మండలాలకి కృష్ణా జలాలు ప్రవహింప చేస్తానని ముఖ్యమంత్రి చాయాపురం లోనూ, అమరావతి లోను, అసెంబ్లీలోనూ గుంతకల్లు ఎమ్మెల్యే జయరాంకు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు నిధులు లేనందువల్ల పనులు ప్రారంభం కాలేదని, ఈ కాలువ వల్ల వజ్రకరూరు మండలంలోని రాగులపా డు, గూళ్ళ పాలెం, తదితర గ్రామాల వ్యవసాయ భూములకు, గుంతకల్లు మండలంలోని ధోనిముక్క ల, మల్లేనిపల్లి, పులిగుట్టు పల్లి, నల్లగొండ, నల్లదాసరి పల్లి, వెంకటంపల్లి, చింతల పల్లి, నాగసముద్రం, గుర్రప్పాడు, ఇమాంపురం తదితర గ్రామాలకు చెరువు లకు చెక్ డ్యాములకు నీరు రావడం ద్వారా బోరుబావు లు రీచార్జ్ అయ్యి రెండు పంటలు పండే దానికి అవకాశం ఉంటుందని జగదీష్ తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మావతికి ఘన సన్మానం

## – రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలి

## – రాష్ట్ర తూర్పు కాపు అధ్యక్షులు మక్కా సాయిబాబా నాయుడు




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చిగురుపల్లి పద్మావతి, ఆమె భర్త, పొందూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగురుపల్లి రామ్మోహన్‌ను రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు మక్కా సాయిబాబా నాయుడు పొందూరు పంచాయతీ పరిధిలో ఎరుకల పేట గ్రామాల్లో ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ పద్మావతికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మక్కా సాయిబాబా నాయుడు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పద్మావతి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ,పొందూరు వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతులకు మార్కెట్ యార్డు ద్వారా మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం కార్యకర్తలు పాల్గొని చైర్మన్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజమహేంద్రవరం 'బీసీ గర్జన'కు పోటెత్తిన గొల్లప్రోలు వైఎస్సార్‌సీపీ శ్రేణులుకూటమి ప్రభుత్వంలో బీసీలకు తీరని అన్యాయం



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** రాజమహేంద్రవరం నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'బీసీ గర్జన' బహిరంగ సభకు గొల్లప్రోలు నుండి వైఎస్సార్‌సీపీ బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ఉదయం భారీ ఎత్తున తరలివెళ్లారు. ప్రయాణానికి ముందు మీడియాతో వాలు మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) తీవ్ర అన్యా యం జరుగుతోందని వారు ధ్వజమెత్తారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బీసీలకు దక్కిన రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యతను ఈ ప్రభుత్వం కాలరాస్తోందని మండిపడ్డారు. బీసీల హక్కుల సాధన, వారి ఆత్మగౌరవ రక్షణే ధ్యేయంగా ఈ 'బీసీ గర్జన' సభను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక, బీసీ వ్యతిరేక విధానాలపై ఈ సభ వేదికగా గళమెత్తుతామని, అన్యాయాన్ని ప్రశ్నిస్తామని నాయకు లు స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం తరలివెళ్లిన వారిలో కాకినాడ జిల్లా వైఎస్సార్‌సీపీ సెక్రటరీ మంజూరి రాంబాబు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ అంజూరి గోవింద్, మాజీ చేనేత సొసైటీ అధ్యక్షులు సురిశెట్టి సూరిబాబు ప్రధానంగా ఉన్నారు. వీరితో పాటు పార్టీ యువజన నాయకులు పున్నం ప్రసన్న కుమార్, మల్లేష్, చుక్కల లోవరాజు గొల్లప్రోలు మండలానికి చెందిన వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ తరలివెళ్లిన వారిలో ఉన్నారు. రాజమహేంద్రవరంలో జరిగే ఈ సభ చారిత్రాత్మకం కాబో తోందని, బీసీల హక్కుల పోరాటంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. గొల్లప్రోలు నుండి ఊహించని స్థాయిలో జనం తరలివచ్చారని, అందరం కలిసికట్టుగా రాజమహేంద్రవరం 'బీసీ గర్జన' సభను అపూర్వ విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నినదించాలు.

# విశ్వనగర్ చామకాలువ పై బ్రిడ్జి నిర్మాణ మరియు శ్రీరామ థియేటర్ నుండి విశ్వనగర్ వరకు సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల సెప్టెంబర్ =27 ప్రజాజ్యోతి** నంద్యాల.. 4 కోట్ల రూపాయలతో విశ్వనగర్ చామకాలువ పై బ్రిడ్జి నిర్మాణ మరియు శ్రీరామ థియేటర్ పక్కన నుండి విశ్వనగర్ వరకు నూతనంగా నిర్మించతలపెట్టిన సిమెంటు రోడ్డు పనులకు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని ప్రజలకు మెరుగైన మౌలిక వస తులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు శ్రీరామ థియేటర్ పక్కన నుండి విశ్వనగర్ వరకు ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నూతన సిమెంటు రోడ్డుతో పాటు చామకాలువపై బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ వంతెన మరియు రోడ్డు నిర్మాణం పూర్తయితే విశ్వనగర్ పరిసర ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుంది, ప్రయాణ కష్టాలు శాశ్వతంగా తీరిపోతాయని అన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని నిర్ణీత గడువులో గా ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి 17వ వార్డు (విశ్వనగర్) తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఎం. రామ మద్దయ్య టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, కళ్యాణ్ చలం బాబు, శివ శంకర్ యాదవ్ తిమ్మయ్య జెపి వడ్డె జనార్ధన్ మంజుల సుబ్బరాయుడు మిద్దె ఉసేని గౌసుల నాగేశ్వరరావు, కండే శ్యాంసుందర్ లాల్, రామలింగారెడ్డి, రాము మరియు మున్సిపల్ కమిషనర్ శేషన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వేడిచేసి చల్లార్చిన నీటిని త్రాగాలి!..

## ధోమతెరలు విధిగావాడాలి!..

## డిప్యూటీ డి.ఎండహెచ్.ఓ, డాక్టర్ విశ్వ చైతన్య!..




**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వేడి చేసి చల్లార్చిన నీటిని, త్రాగాలని, పరిసరాల శుభ్రత పాటించాలని, ఆకు కూరలు, కూరకాయల్లో విటమిన్లు ఉంటాయని, అవసరమైనప్పుడు పండ్లు, పాలు, తీసుకోవాలని డాక్టర్ డిప్యూటీ, డి.ఎం హెచ్.ఓ,విశ్వ చైతన్య, సూచించారు. ఆదివారం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మెడికల్ క్యాంపులను ఫీల్డ్ విజిట్ చేస్తూ,పెద్ద మట్టపల్లి సబ్ సెంటర్ కు వచ్చిన రోగులకు వైద్యసేవలు అందించారు. పెద్దమట్టపల్లి గ్రామం,మరియు కన్నయ్యగూడెం గ్రామం, నందు ప్రజలఆరోగ్యాల సమస్యలు గురించి అడగడం వారికి హెల్త్ సిబ్బంది రోజు మీదగ్గరికి వచ్చి మందులు ఇస్తున్నారా? లేదాని తెలుసుకోవడం జరిగిందని, వివరించారు. అలాగే గ్రామస్తులందరూ రోజు వేడిచేసి చల్లార్చిన నీరుత్రాగమని సలహాలు,సూచనలు చేశారు. గ్రామాల్లో ధోమతెరలు వాడకంపై,వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏజెన్సీ గ్రామాల్లో వైద్యసేవలు చేయడం సంతోషంగా ఉందన్నారు.వీరితో పాటు రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలు ఫర్,డాక్టర్ చెతన్ కుమార్,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,రత్తయ్య,ఆశలు కన్నమ్మ, రాములమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఆధ్యాత్మిక శోభ.. కనకదుర్గమ్మ దసరా ఉత్సవాల సందడి

పందిరిరాట కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు.





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలులో దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సంబరాలు అప్పుడే షురూ అయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాల వద్ద ఆదివారం 'పందిరిరాట' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, జనసేన పార్టీ నాయకులు అతిథిగా హాజరయ్యారు. ముందుగా మెయిన్ రోడ్డులోని బస్టాండ్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కరణంగారి వీధిలో కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారిని కూడా దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు , ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయంలో దసరా నవరాత్రి ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. గొల్లప్రోలులో జరిగే ఈ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు , భక్తులు పాల్గొన్నారు.




## ‘ఆదర్శకుటుంబం’ వేరే లెవెల్

‘దాదాపుగా 20ఏళ్ల తర్వాత త్రివిక్రమ్‌తో కలిసి పనిచేశాను. తను రచన చేసిన నువ్వునాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలు క్లాసిక్ లవ్‌స్టోరీలుగా నిలిచాయి. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత నాకోసం అద్భుతమైన కథను తెచ్చారు త్రివిక్రమ్. ఇందులో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. ఊహించని ట్విస్టులుంటాయి. ట్రీట్మెంట్ కొత్తగా ఉంటుంది. ‘ఆదర్శకుటుంబ’ మామూలు కుటుంబం కాదు. ఇది వేరే లెవెల్. త్రివిక్రమ్ అద్భుతంగా హ్యాండిల్ చేశారు. మీరు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు’ అని అగ్ర కథానాయకుడు వెంకటేశ్ నమ్మకం వెలిబుచ్చారు. ఆయన హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘ఆదర్శకుటుంబం: హౌస్ నెం 47 --ఆఖ 47’. శ్రీనిధిశెట్టి కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా ఈసినిమాలోని తొలి పాట ‘నారాయణమ్మ..’ను మేకర్స్ విడుదల చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో వెంకటేశ్ మాట్లాడారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ ‘వెంకటేశ్‌గారి ‘పవిత్రబంధం’ సినిమాతో నా సినీప్రయాణం మొదలైంది. ‘నువ్వునాకు నచ్చావ్’తో మా బంధం బలపడింది. అందుకే ఆయనకు నేనెప్పుడూ కృతజ్ఞుడినై ఉంటా. ఈ పాట రామజోగయ్య అద్భుతంగా రాస్తే, అంతే అద్భుతంగా తమన్ స్వరపరిచారు. వెంకటేశ్‌గారితోపాటు శ్రీనిధిశెట్టి, డింపుల్ హయాతి, నివేద పేతురాజ్ పాటకు అందాన్ని తెచ్చారు. సినిమా కలర్‌ఫుల్‌గా ఉంటుంది’ అని తెలిపారు.

## రామాయణ దృశ్యమాలిక





ఎన్నిమార్లు విన్నా.. ఎన్నిసార్లు కన్నా.. తనివితీరని పుణ్యగాథ ‘రామాయణం’. అది మన దేశ సంపద. మన అస్తిత్వానికి ప్రతీక. అందుకే.. ఎన్నిసార్లు తెరకెక్కినా ఈ దృశ్యకావ్యాన్ని చూసేందుకు జనం సిద్ధంగానే ఉంటారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో దాదాపు 3వేల కోట్ల భారీ నిర్మాణ వ్యయంతో రెండు భాగాలుగా ‘రామాయణం’ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. నితీశ్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈచిత్రంలో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తుండగా, రావణబ్రహ్మగా ‘కేజీఎఫ్’ఫేం యశ్ కనిపించనున్నారు. తొలి భాగం దీపావళి కానుకగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈసినిమా ప్రమోషన్స్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఆదివారం ఈ సినిమా నుంచి రెండు పోస్టర్లను విడుదల చేశారు. అందులో తొలి పోస్టర్ సీతారామలక్ష్మణులది కాగా, రెండో పోస్టర్ రావణబ్రహ్మది. వనవాసకాలంలో సీతాలక్ష్మణ సమేతంగా ధనుర్బాణాలతో కనిపిస్తున్న రామచంద్రమూర్తిని తొలిపోస్టర్‌లో చూడొచ్చు. రాముడిగా రణబీర్‌కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇక సర్వాలంకారభూషితుడైన రావణబ్రహ్మగా యశ్‌ని రెండో పోస్టర్‌లో చూడొచ్చు. మహాశక్తివంతుడు, బ్రహ్మజ్ఞాని, లంకాధీశుడైన రావణుడ్ని ఈ పోస్టర్‌లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఇందులో రావణపత్ని మండోదరిగా కాజల్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్న విషయం తెలిసిందే.

## ఆ రోజే నిజమైన డాటర్స్ డే



“ఆడవాళ్లకు నిజమైన స్వాతంత్ర్యం అంటే నేను నమ్మేది ఏంటంటే... ఒక ఆడపిల్ల రాత్రి పూట ఒంటరిగా నడవగలిగిన రోజు, చీకటి పడ్డాక పార్కులో కూర్చోగలిగిన రోజు, తనకు నచ్చిన దుస్తులు ధరించగలిగిన రోజు, ఎలాంటి భయం లేకుండా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉపయోగించగలిగిన రోజు, అలానే పబ్లిక్ ప్లేస్‌లో ఉన్నప్పుడు ఎలాంటి ప్రమాదం పొంచి ఉందో అని ఆలోచించని రోజు... నిజమైన ‘డాటర్స్ డే’. ఆ రోజునే మనం నిజమైన డాటర్స్ డేని జరుపుకోవాలి” అని కృతీ సనన్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఆదివారం ‘డాటర్స్ డే’ని పురస్కరించుకుని ఆమె ఈ విధంగా అన్నారు. ఇంకా సమాజంలో ఆడపిల్లల భద్రత గురించి ఆమె షేర్ చేసుకున్న కొన్ని విషయాలు ఈ విధంగా... “మీ కూతురు మీకు ఫోన్ చేసి ‘నన్ను కొందరు పురుషులు వెంబడిస్తున్నట్లు అనిపిస్తోంది’ అని చెబుతున్నట్లు ఊహించుకోండి, రాత్రిపూట ఒంటరిగా నడుస్తూ, భయంతో వెనక్కి తిరిగి చూసుకోవడం... ఇంటికి చేరేలోపే మీ కూతురి ఫోన్ స్విచ్ఛాఫ్ అయిపోవడం... ఇలాంటి పరిస్థితులను ఒక్కసారి ఊహించుకుని చూడండి... వీటి గురించి లోతుగా ఆలోచించండి. అప్పుడు మన ఆడపిల్ల భద్రత లేని సమాజంలో ఉన్న విషయం ఇంకా బాగా అర్థం అవుతుంది. ఆడపిల్ల ఇంటికి క్షేమంగా చేరిన తర్వాత కుటుంబ సభ్యులకు ‘నేను ఇంటికి వచ్చేశాను’ అని ఫోన్ చేసి చెప్పాల్సిన అవసరం లేని రోజు రావాలి. అలాంటి సురక్షితమైన ప్రపంచాన్ని కూతుళ్లకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఆడపిల్ల బయటకు వెళ్లినప్పుడు లైవ్ లొకేషన్ షేర్ చేయడం, పెప్పర్ స్ప్రే వెంట తీసుకెళ్లడం, నడవడానికి బదులుగా క్యాబ్ బుక్ చేసుకోవడం, కేవలం సేఫ్‌గా భావించడం కోసం ఎవరికైనా ఫోన్ చేయడం... ఇవన్నీ కూడా తన జీవనశైలిలో భాగం చేసుకునేలా మనమే ఆమెను బలవంతం చేశాం” అంటూ కృతీ సనన్ షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. కృతి చెప్పినది అక్షరాలా నిజం అని కొందరు, ఆడపిల్లల భద్రత విషయంలో ప్రపంచం చాలా మారాలని కొందరు నెటిజన్లు స్పందించారు.

## ప్రేమతో కూడిన హృదయం



తమిళ అగ్ర నటుడు విజయ్ సేతుపతి ప్రధానపాత్రలో టాలీవుడ్ ఫిల్మ్ మేకర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన పాన్ ఇండియా యాక్షన్ డ్రామా ‘స్లమ్ డాగ్ : 33 టెంపుల్ రోడ్’. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సినిమా ప్రచారాన్ని మేకర్స్ వేగవంతం చేశారు. తాజాగా ఇందులో కీలకపాత్ర పోషిస్తున్న జరీనా వహాబ్ ఫస్ట్‌లుక్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. ‘ప్రేమతో కూడిన హృదయం.. పోరాటాలతో నిండిన జీవితం’ అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో పొందుపరచిన క్యాప్షన్ జరీనా వహాబ్ పాత్రపై, ఈ సినిమా కథపై ఆసక్తిని పెంచింది. ఇందులో ఆమె జుబైదాగా కనిపించనున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా, దునియా విజయ్ విలన్‌గా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రానికి కెమెరా: సామ్ కె.నాయుడు, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నిర్మాతలు: పూరీ జగన్నాథ్, చార్మీకౌర్, జె.బి.నారాయణ్‌రావు కొండ్రోళ్ల, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,